# నేటి నిజం
తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com2 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ | శనివారం 15-6-2024 | NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No. HQ/SD/258/2024-2026 | సంపుటి :30 | సంచిక:246 | పేజీలు:6 | వెల: రూ.1/-


## 'అడిక్షన్ సైకియాట్రీ' బ్రోచర్‌ను ఆవిష్కరించిన దామోదర్ రాజనర్సింహ

హైదరాబాద్, జూన్ 14 :జూన్ 22 – 23 తేదీలలో నిజామాబాద్ పట్టణంలో 'ఇండియన్ సైకియాట్రిక్ సొసైటీ తెలంగాణ స్టేట్ బ్రాంచ్' ఆధ్వర్యంలో 'అడిక్షన్ సైకియాట్రీ' పై జాతీయ స్థాయిలో సదస్సు నిర్వహించనున్నారు. దీనికి సంబంధించిన బ్రోచర్‌ను వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ హైదరాబాద్‌లోని తన క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. డ్రగ్స్ మహమ్మారి నిర్మూలనపై యువతలో సామాజిక చైతన్యం, అవగాహన కల్పించడానికి నిజామాబాద్‌లో ఇండియన్ సైకియాట్రిక్ సొసైటీ తెలంగాణ స్టేట్ చాప్టర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయ స్థాయి సదస్సు విజయవంతం కావాలని ఆకాంక్షించారు. సదస్సు నిర్వాహకులను మంత్రి ఈ సందర్భంగా అభినందించారు.

ఈ కార్యక్రమంలో ఇండియన్ సైకియాట్రిక్ సొసైటీ తెలంగాణ స్టేట్ బ్రాంచ్ జనరల్ సెక్రటరీ డా. విశాల్ ఆకుల, ఎర్రగడ్డ మానసిక వైద్యశాల సూపరింటెండెంట్ డా. ఎం. ఉమా శంకర్, ఆర్గనైజింగ్ చైర్ పర్సన్ డా.జార్జి రెడ్డి, డా. ఫణి కాంత్, డా. రవితేజ ఇన్నమూరి, డా. అశోక్ అలిమ్ చందాని, తదితరులు పాల్గొన్నారు.

### చురక

ప్రభుత్వం కేంద్రంలో
పడకుండా ఊతం
ప్రాంతీయ అస్తిత్వం
ప్రబలె అధిక శాతం.

ఆలపిస్తె ఏక పార్టీ
అహంకృత శ్రుతి గీతం
కాచుకుంది భాగస్థుల
కత్తిపోటు రణ ఘాతం



-వేల్పుల నారాయణ
9440433475

# త్వరలోనే 13,000 టీచర్ పోస్టులు భర్తీ : మంత్రి కోమటిరెడ్డి



నల్లగొండ, జూన్ 14 : ప్రైవేట్ పాఠశాలలు విద్యను అందించాలని పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిఅన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆయన నల్గొండ జిల్లా నార్కట్‌పల్లి మండలం బ్రాహ్మణ వెల్లంల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు యూనిఫామ్స్, పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చదువుతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని, అందువల్ల తల్లిదండ్రులు తప్పనిసరిగా పిల్లలందరినీ బడికి పంపించాలని కోరారు.

రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలను పటిష్ఠం చేయడం ద్వారా నాణ్యమైన విద్యను అందించేందుకు రూ.600 కోట్ల నిధులు విడుదల చేశామన్నారు. పట్టుదలతో కృషి చేస్తే సాధించలేనిది ఏదీ లేదని, విద్యార్థులు పెద్ద లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని చదవాలన్నారు. త్వరలోనే 13,000 కొత్త టీచర్ పోస్టులను భర్తీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. అంతకుముందు మంత్రి విద్యార్థుల చేత సామూహిక అక్షరాభ్యాసం చేయించారు.

## తెలంగాణ వ్యాప్తంగా రానున్న మూడు రోజులపాటు వర్షాలు

హైదరాబాద్ జూన్ 14 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ():తెలంగాణ వ్యాప్తంగా రుతుపవనాలు విస్తరించడంతో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. రాష్ట్రంలో రానున్న మూడు రోజులపాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని అధికారులు చెప్పారు. కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, నల్లగొండ, నారాయ్యపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగామ, సిద్దిపేట, యాదాద్రి–భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వానలు పడే అవకాశం ఉన్నట్లు తెలిపింది. ఇక, ఆంధ్రప్రదేశ్ లోనూ వర్షాలు కురుస్తాయని ఎపి వాతావరణ శాఖ చెప్పింది. శ్రీకాకుళం, విజయనగరం, అల్లూరి, కర్నూలు, నంద్యాల, శ్రీసత్యసాయి, అనంతపురంతో పాటు పలు జిల్లాల్లో మోస్తరు వర్షాలు పడతాయని వెల్లడించింది.

# శాంతియుత పరిష్కారానికి భారత్ ప్రయత్నాలు కొనసాగుతాయ్ : ప్రధాని మోదీ



న్యూఢిల్లీ, జూన్ 14 :రష్యా–ఉక్రెయిన్ దేశాల మధ్య శాంతియుత పరిష్కారం భారతదేశం ప్రయత్నాలు కొనసాగుతూనే ఉంటాయని ప్రధాని నరేంద్రమోదీ చెప్పారు. జీ–7 దేశాల 50వ సదస్సులో పాల్గొనేందుకు ఇటలీకి వెళ్లిన ప్రధాని మోదీ.. ఈ సందర్భంగా ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లాదిమిర్ జెలెన్స్కీతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఇరుదేశాల ద్వైపాక్షిక అంశాలపై వారు చర్చించారు.

రెండు దేశాల మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేసేందుకు భవిష్యత్తులో అనుసరించాల్సిన విధానాలపై ఇద్దరి మధ్య చర్చ జరిగింది. అదేవిధంగా రష్యా–ఉక్రెయిన్ యుద్ధంపై కూడా నేతలిద్దరూ ఒకరి అభిప్రాయాలను ఒకరు పంచుకున్నారు. ఈ సందర్భంగా రష్యా–ఉక్రెయిన్ నడుమ ఉద్రిక్తతలకు పరిష్కారంపై భారతదేశం స్టాండ్‌ను ప్రధాని వివరించారు.

రష్యా–ఉక్రెయిన్ దేశాల మధ్య శాంతి నెలకొనాలనే తాము కోరుకుంటున్నామని.. చర్చల ద్వారా, దౌత్య మార్గాల ద్వారా శాంతియుత పరిష్కారం దక్కాలని తాము భావిస్తున్నామని ప్రధాని మోదీ జలెన్స్కీకి తెలియజేశారు. సమావేశానికి ముందు నేతలిద్దరూ కలుసుకోగానే ఒకరినొకరు గట్టిగా కౌగిలించుకుని తమ మధ్య ఆప్యాయతను చాటారు. జెలెన్స్కీతో సమావేశానికి ముందు ప్రధాని మోదీ.. ఫ్రాన్స్ అధ్యక్షుడి ఇమ్మాన్యుయేల్ మాక్రాన్‌తో, బ్రిటన్ ప్రధాని రిషి సునాక్‌తో భేటీ అయ్యారు.

# సామాన్యులకు అందుబాటులో ధరణి పోర్టల్

- రెవెన్యూ ప్రక్షాళనకు చర్యలు
- గతప్రభుత్వం తెచ్చినధరణితో లక్షలాది కుటుంబాలు ఛిన్నాభిన్నం
- రెవెన్యూ మంత్రి పొంగులేటి
- మంత్రి పొంగులేటితో సమావేశమైన ధరణికమిటీ
- సిద్ధమవుతున్న ధరణి నివేదిక



ఖమ్మం, జూన్ 14 :(నేటినిజం ప్రతినిధి): గత బీఆర్ఎస్ ప్రభుత్వం తెచ్చిన ధరణి పోర్టల్ వల్ల రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది కుటుంబాలు భూ సమస్యలను ఎదుర్కొంటున్నారని, ఎన్నో కుటుంబాలు ఛిన్నాభిన్నం అయ్యాయని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాలశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రక్రియ ముగిసిన తర్వాత స్వయంగా తాను ఖమ్మం జిల్లాలో క్షేత్ర స్థాయిలో పర్యటించినప్పుడు ప్రతి గ్రామంలో రెండు వందల కుటుంబాలకు పైగా భూ సంబంధిత సమస్యలను ఎదుర్కొంటున్న విషయం తన దృష్టికి వచ్చిందన్నారు. ఈ సమస్యల నుంచి ఉపశమనం కలిగించడానికి ధరణి పోర్టల్ ను పునర్ వ్యవస్థీకరించి భూ సంబంధిత వ్యవహారాలను అందుకు సంబంధించిన చట్టాలలో మార్పులు తేవాల్సిన అవసరం ఏర్పడిందని ఈ దిశగా ఇప్పటికే అవసరమైన చర్యలు చేపట్టామని వెల్లడించారు. శుక్రవారం నాడు డా.బీ.ఆర్.అంబేద్కర్ సచివాలయంలోని తన కార్యాలయంలో మంత్రి శ్రీనివాస్ రెడ్డి ధరణి కమిటీ సభ్యులు ఎం.కోదండ రెడ్డి, ఎం.సునిల్ కుమార్, మధుసూదన్ లతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...గత ప్రభుత్వం ఎంతో హడావిడిగా ఎలాంటి అధ్యయనం చేయకుండా తీసుకువచ్చిన ధరణి పోర్టల్ కారణంగా ప్రజలు ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నారని ఈ సమస్యలను పరిష్కరించేందుకు తమ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతను ఇస్తోందని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రెవెన్యూ వ్యవస్థ (ధరణి) ప్రక్షాళన చేసేందుకు సత్వర చర్యలు తీసుకుంటున్నామని ధరణి పోర్టల్ అమలు కారణంగా వచ్చిన సమస్యలను అధ్యయనం చేయడానికి అయిదుగురు సభ్యులతో కమిటీని ఏర్పాటు చేశామని ఈ కమిటీ చేసిన సిఫారసులపై శుక్రవారం జరిగిన సమావేశంలో సుధీర్ఘంగా చర్చించామని ఈ కమిటీ తుది నివేదిక ప్రభుత్వానికి సమర్పించేకంటే ముందు అన్నీ జిల్లా కలెక్టర్లతో సమావేశం నిర్వహించాలని నిర్ణయించినట్టు వెల్లడించారు. ఈ కమిటీ రాష్ట్రంలో భూ సంబంధిత నిపుణులు, అధికారులతో చర్చించడంతో పాటు 18 రాష్ట్రాలలోని రార్ యాక్ట్ ను క్షుణ్ణంగా పరిశీలించింది. భూమి వివాదాల పరిష్కారం కోసం రెవెన్యూ ట్రిబ్యునల్ లను ఏర్పాటు చేయాలని, భూమికి సంబంధించిన ముఖ్యమైన చట్టాలను కలిపి ఒకే చట్టంగా రూపొందించాలని కమిటీ సూచించిందని మంత్రి వెల్లడించారు. లోపభూయిష్టమైన 2020 రార్ చట్టాన్ని తద్వారా రూపొందించిన ధరణి పోర్టల్ ను బలోపేతం చేయడంతో పాటు సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండేలా అందరికీ సులువుగా అర్థమయ్యే రీతిలో ధరణి పోర్టల్ లో మార్పులు–చేర్పులు చేపట్టబోతున్నామని మంత్రి వెల్లడించారు. గత ప్రభుత్వం పార్ట్–బి లో ఉంచిన భూ సమస్యలను పరిష్కరించడానికి ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడం జరిగిందని ఈ సమస్యల పరిష్కారానికి మరింత వేగంగా చర్యలు చేపట్టాలని సూచించారు.






### నేటి కందం– నేటికీ అందం

జగతికి ప్రాణము వాయువు!
ప్రగతికి మూలమ్ముగాలి ! పరికింప గన్
సుగతిని బొందుటకై జరు
పగవలయును నేడు జనులు పవన దినంబున్
(జూన్ 15 ప్రపంచ పవన దినం)



-రాధశ్రీ
సెల్:9494481210

# డీఎస్సీ అభ్యర్థులకు గుడ్ న్యూస్.. డిగ్రీలో కనీస మార్కుల అర్హత శాతం తగ్గింపు

హైదరాబాద్, జూన్ 14 :తెలంగాణలో ప్రభుత్వ ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి సంబంధించి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. డీఎస్సీకి దరఖాస్తు చేసుకునే అభ్యర్థులకు డిగ్రీలో కనీస మార్కుల శాతాన్ని తగ్గించింది. ఈ మేరకు గతేడాది సెప్టెంబరులో జారీచేసిన ఉత్తర్వులను సవరిస్తూ.. తాజాగా విద్యాశాఖ కార్యదర్శి బుర్రా వెంకటేశం మరోసారి ఉత్తర్వులు జారీచేశారు.

ఇప్పటిదాకా స్కూల్ అసిస్టెంట్, భాషా పండిట్లు, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ల పోస్టులకు జనరల్ కేటగిరి అభ్యర్థులకు డిగ్రీలో కనీసం 50 శాతం మార్కులు, బీసీ, ఎస్సీ, ఎస్టీ వంటి ఇతర కేటగిరి అభ్యర్థులకు డిగ్రీలో కనీసం 45 శాతం మార్కుల నిబంధన ఉండేది. అయితే జనరల్ అభ్యర్థులకు 45 శాతంగా, ఇతరులకు 40 శాతానికి కుదిస్తున్నట్లు తాజా ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

డీఎస్సీకి దరఖాస్తు చేసేవారి సందేహాలు తీర్చేందుకు అధికారులు హెల్ప్‌డెస్క్‌ను ఏర్పాటుచేశారు. సాంకేతిక సహాయం కోసం విద్యార్థులు 91541 14982, 63099 98812 నంబర్లతోపాటు, ఫ్త్రవశ్రీజూటవబని బిబటబఇ2024ఏణఎజీతిశ్రీ.ఇనీఎ ఈ–మెయిల్ ద్వారా సంప్రదించవచ్చు.

## జూలై 22న పార్లమెంట్ లో యూనియన్ బడ్జెట్..?!

న్యూఢిల్లీ, జూన్ 14 :కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వచ్చేనెల 22న పార్లమెంట్‌లో ప్రస్తుత ఆర్థిక సంవత్సర (2024–25) పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశ పెడతారని తెలుస్తోంది. జూలై మూడో తేదీన ఆర్థిక సర్వేను వెల్లడిస్తారని కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ వర్గాలు తెలిపాయి. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో గత ఫిబ్రవరి ఒకటో తేదీన నిర్మలా సీతారామన్ ఇంటరిం బడ్జెట్ ప్రవేశ పెట్టిన సంగతి తెలిసిందే.

రెండోసారి కేంద్ర ఆర్థిక మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన నిర్మలా సీతారామన్.. బడ్జెట్ కూర్పుపై కసరత్తు చేయాలని అధికారులను ఆదేశించినట్లు సమాచారం. సూక్ష్మంగా సమగ్ర విశ్లేషణతో బడ్జెట్ రూపకల్పన చేయాలని ఆమె చెప్పినట్లు తెలుస్తున్నది. దేశ ఆర్థిక వ్యవస్థ ఎదుర్కొంటున్న సవాళ్లు, ప్రాధాన్యాలపై కేంద్రీకరిస్తూ బడ్జెట్ రూపకల్పన చేయాలని నిర్మలా సీతారామన్ అన్నారని చెబుతున్నారు. కాగా, ఈ నెల 22న జీఎస్టీ కౌన్సిల్ సమావేశం జరుగనున్నది. గతేడాది అక్టోబర్ తర్వాత జరుగుతున్న తొలి జీఎస్టీ సమావేశం.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరవాలి.. హరీశ్‌రావు ఫైర్

హైదరాబాద్, జూన్ 14 :।రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నీటి మూటలను తలపిస్తున్నాయని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు అన్నారు. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే హామీలు అమలు చేస్తామని బాండ్ పేపర్ల మీద రాసిచ్చిన కాంగ్రెస్ పార్టీ, 191 రోజులు గడిచినా ఆచరణలో మాత్రం విఫలమైందని విమర్శించారు.

పక్క రాష్ట్రం ఏపీలో అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి అన్ని రకాల పింఛన్లు పెంచితే, ఒడిశా ముఖ్యమంత్రి వరి కనీస మద్దతు ధర క్వింటల్‌కు రూ. 3100 చేస్తూ నిర్ణయం తీసుకున్నారని హరీశ్‌రావు తెలిపారు. రాష్ట్రంలోని

కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరవాలని హితవుపలికారు. ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినట్లుగా వృద్ధులు, వితంతువుల పింఛన్లు రూ.4 వేలు, దివ్యాంగులకు 6 వేలు పెంచుతూ తక్షణమే నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# రైల్వే లెవల్ క్రాసింగ్‌ల వద్ద ఆర్‌యూబీలు : ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



హైదరాబాద్, జూన్ 14 : ప్రజలకు ఇబ్బందులు రాకుండా రైల్వే లెవల్ క్రాసింగ్‌ల వద్ద ఆర్‌యూబీలను నిర్మిస్తామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం అల్వాల్ సర్కిల్ తుర్కపల్లి వద్ద రైల్వే లెవల్ క్రాసింగ్ వద్ద ఆర్‌యూబీ నిర్మాణానికి రైల్వే అధికారులతో కలసి స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రజలకు రైల్వే చక్రబంధం నుంచి విముక్తి కల్పించడానికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రైల్వే డీఎం జగదీష్, ఏడీఎం రవిప్రకాష్, పాజెక్ట్ ఆఫీసర్ వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

అంతకుముందు అల్వాల్ సర్కిల్ కార్యాలయంలో ఇన్‌చార్జి డీసీ మల్లారెడ్డితో కలసి ప్రజల సమస్యలను సమీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సర్కిల్ పరిధిలోని అన్ని డివిజన్‌లలో సీసీ రోడ్లు, బీటీ రోడ్లు, బాక్స్ డ్రైనేజీ, డ్రైనేజీ పనులు పెండింగ్‌లో ఉన్నాయని వాటిని వెంటనే ప్రారంభించాలని కోరారు. నల్లా కనెక్షన్‌లను మంజూరు చేసి నీటి సరఫరా ను మెరుగుపరచాలని, వరద ముంపు నివారణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

చెరువులోని గుర్రపు చెక్కను తొలగించి, చెరువు కబ్జాకాకుండా కాపాడాలని సూచించారు. ప్రజల నుంచి వచ్చిన అన్ని ఫిర్యాదులను యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని తెలిపారు. ఆయన వెంట నాయకులు నర్సింహారెడ్డి, కార్పొరేటర్లు శాంతిశ్రీనివాస్ రెడ్డి, సబితాకిశోర్, అనిల్‌కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

# ఏఐ క్యాపిటల్‌గా హైదరాబాద్.. వాషింగ్టన్ మీట్ అండ్ గ్రీట్ లో మంత్రి దుద్దిళ్ల



హైదరాబాద్, జూన్ 14 :ప్రవాస భారతీయులు తాము పుట్టిన ఊరి మేలుకోసం గ్రామాల పురోగతిలో భాగస్వాములు కావాలని తెలంగాణ ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. గ్లోబల్ తెలంగాణ అసోసియేసన్ (జీటీఏ) ఆధ్వర్యంలో వాషింగ్టన్ డీసీ ఆధ్వర్యంలో జరిగిన 'మీట్ అండ్ గ్రీట్' కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చెప్పారు. కేరళలో విజయవంతంగా నడుస్తున్న ప్రవాస భారతీయుల సంక్షేమ బోర్డు కంటే గొప్పగా త్వరలో తెలంగాణ ప్రవాస భారతీయుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని తెలిపారు. రాష్ట్రంలో పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి ప్రవాస భారతీయులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. త్వరలో పెద్దపల్లి జిల్లాలో రూ.1000 కోట్ల అంచనా వ్యయంతో కోకాకోలా మాన్యుఫాక్చరింగ్ యూనిట్ ఏర్పాటు చేయడానికి ఒప్పందం కుదుర్చుకున్నట్లు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో మూత పడిన నిజాం షుగర్స్ ఫ్యాక్టరీని ఏడాది లోపు తెరవడానికి ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. చెరుకు రైతులకు మేలు చేయడంతోపాటు ఆ ప్రాంత యువతకు ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని పేర్కొన్నారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ తోపాటు రాష్ట్ర నలుమూలల ఫైబర్ నెట్‌వర్క్ అందుబాటులో ఉందని చెప్పారు. హైదరాబాద్ నగరానికి మాత్రమే పరిమితం కాకుండా గ్రామీణ ప్రాంతాలకు పరిశ్రమలు తీసుకు రావడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తుందన్నారు.

గ్రామీణ ప్రాంతాల్లో ఐటీ రంగ విస్తరణకు తమ సర్కార్ సన్నాహాలు చేస్తుందని మంత్రి దుద్దిళ్ల తెలిపారు. మూసీ రివర్ ఫ్రంట్ ఏర్పాటు చేయడానికి సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. హైదరాబాద్ ను ఏఐ రాజధానిగా మార్చడానికి తమ ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్లోబల్ తెలంగాణ అసోసియేషన్ చైర్మన్ విశ్వేశ్వర్‌తోపాటు 6టీవీ చైర్మన్ సురేశ్ రెడ్డి, జీటీఏ కోశాధికారి సుధీర్ ముద్దసాని, బోర్డ్ ఆఫ్ ట్రస్టీ సమరేంద్ర నంది, వాషింగ్టన్ డీసీ ఉపాధ్యక్షులు కొట్య బానోత్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన వైరా ఆత్మ కమిటీ చైర్మన్



ఖమ్మం, జూన్ 14 :(నేటినిజం ప్రతినిధి): కొనిజర్ల మండలం గుబ్బగుర్తి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు గౌరపూడి పెంటయ్య కుమారుడు సునీల్ కుమార్–అనూష నూతన దంపతులను ఆశీర్వదించిన వైరా నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ కోసూరి శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయల పుల్లయ్య, వార్డ్ మెంబర్ శాంత కుమార్, నిఖిల్, సుందర్ రావు తదితరులున్నారు.

# 'పండుటాకుల'ను పువ్వుల్లో పెట్టి చూసుకుందాం?!

## (15 జూన్ "ప్రపంచ వృద్ధుల వేధింపుల అవగాహన దినం" సందర్భంగా)

విశ్వవ్యాప్తంగా జనాభా పెరగడంతో పాటు సగటు ఆయుర్దాయం పెరగడంతో వృద్ధుల పట్ల నిర్లక్ష్య దోరిణిలు కూడా దినదినం పెరుగుతూ వృద్ధుల శారీరక/మానసిక ఆరోగ్యంపై తీవ్ర దుష్ప్రభావం చూపడం, హక్కుల ఉల్లంఘనలు జరగడం, చివరకి దయనీయ దుస్థితుల్లో ప్రాణాలు కోల్పోవడం మనం తరుచుగా చూస్తున్నాం. ప్రపంచవ్యాప్తంగా ఈ మా'నవ సమాజం' పండుటాకులను పలు రకాలుగా వేధిస్తున్నది. వయోవృద్ధులను వేధించడం, హింసించడం, శారీరకంగా/మానసికంగా గాయపరవడం, నిరాదరణకు గురి చేయడం, వృద్ధుల హక్కులను కాలరాయడం, అమ్మనాన్నల్ని అనాథలుగా ఇంట్లోంచి గెంటేయడం, అనాథాశ్రమాల్లో చేర్పించడం, తిట్లు చివాట్లు పెట్టడం, అకారణంగా అవమానించడం, వారి గౌరవానికి భంగం కలిగించడం, ఆలనపాలన చూసుకోకపోవడం, వృద్ధులను కుటుంబ సభ్యులుగా పరిగణించకపోవడం, పలు రకాలుగా బాధించడం లాంటి పలు సన్నివేశాలు మన చుట్టు నిత్యం జరుగుతూనే ఉన్నాయి. అపార అనుభవాల నిధులైన వయోవృద్ధుల పట్ల సమాజ నిర్లక్ష్యం నేర సమానం, హక్కుల హననం కిందకు వస్తుంది.

**భారతంలో 13.8 కోట్ల వృద్ధులు:**

నేడు ప్రపంచంలో జనాభాతో పాటు సగటు ఆయుర్దాయం పెరగడం, వైద్య ఆరోగ్య వసతులు పెరగడంతో వయోవృద్ధుల జనాభా కూడా క్రమంగా పెరుగుతోంది. 2030 నాటికి ప్రపంచ వయోవృద్ధుల జనాభా 1.4 బిలియన్ల వరకు చేరవచ్చని అంచనా వేస్తున్నారు. పరిశోధనా సంస్థల ఆధారంగా 6 శాతం వరకు వృద్ధుల వేధింపులు మాత్రమే రిపోర్ట్ అవుతున్నాయని, వాస్తవ సంఖ్య దానికి అనేక రెట్లు అధికంగా ఉండవచ్చని అభిప్రాయపడుతున్నారు.

**వృద్ధ భారతం:**

ఇండియాలో దాదాపు 13.8 కోట్ల వృద్ధులు (6.7 కోట్ల పురుషులు, 7.1 కోట్ల స్త్రీలు) ఉన్నారని అంచనా. ఇండియాలో దాదాపు 50 శాతానికి పైగా శాతం వరకు వృద్ధులు ఏదో ఒక రకమైన వేధింపులకు, నిర్లక్ష్యాలకు లోనవుతున్నారని 'హెల్పేజ్ ఇండియా' నిర్వహించిన సర్వే నివేదిక పేర్కొంటున్నది. కొడుకుల వేధింపులకు 35 శాతం వృద్ధులు, 21 శాతం కోడళ్ల వేధింపులు, 2 శాతం ఇరుగుపొరుగు లేదా ఇతర కుటుంబ సభ్యులు వేధిస్తున్నట్లు తెలుస్తున్నది. ఇండియాలో 46 శాతం మంది వేధింపులకు గురవుతున్న వృద్ధులకు (సెక్షన్స్ 506, 294) చట్టపరమైన వెసులుబాటు రక్షణ పట్ల సరైన అవగాహన లేదని తెలుస్తున్నది.

ప్రపంచ వృద్ధుల వేధింపుల అవగాహన దినం–2024:

వేధింపులు, నిరాదరణ వలలో చిక్కిన వృద్ధుల పట్ల సమాజానికి దిశ నిర్దేశం చేయడానికి, వారి అంతరంగ ఆవేదనలు విని అర్థం చేసుకోవడానికి, వయోవృద్ధుల హక్కులను కాపాడే అవసరాలను చర్చించడానికి ప్రతి ఏటా 15 జూన్ రోజుల విశ్వవ్యాప్తంగా "ప్రపంచ వృద్ధుల వేధింపుల/దుర్వినియోగ/నిర్లక్ష్య అవగాహన దినం(వరల్డ్ ఎల్డర్ అబ్యూస్ అవేర్‌నెస్ డే)" పాటించుట ఆనవాయితీగా మారింది. "ఇంటర్నేషనల్ నెట్‌వర్క్ ఫర్ ది ప్రివెన్షన్ ఆఫ్ ఎల్డర్ అబ్యూస్" అభ్యర్థన మేరకు 2011లో ఐరాస సర్వసభ్య సమావేశం తీసుకున్న తీర్మానం ప్రకారం ప్రపంచ వృద్ధుల వేధింపుల అవగాహన దినం (డబ్ల్యూహెచ్ఓ సహకారంతో) నిర్వహించుట జరుగుతున్నది. ప్రపంచ వృద్ధుల వేధింపుల అవగాహన దినం – 2024 థీమ్‌గా "వృద్ధుల గౌరవం, సురక్ష, శ్రేయస్సులకు అధిక ప్రాధాన్యం ఇద్దాం" అనే అంశాన్ని తీసుకుని ప్రచారం నిర్వహిస్తున్నారు.

**వయోవృద్ధులు అపార అనుభవ నిధులు:**

వయోవృద్ధుల పట్ల ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక, భావోద్వేగ, శారీరక, మానసిక వేధింపులు అనాదిగా జరుగుతూనే ఉన్నాయి. వృద్ధుల హక్కుల పరిరక్షణకు ప్రభుత్వాలు, స్వచ్ఛంధ సంస్థలు, పౌర సమాజం చొరవ చూపి వారి పట్ల జరుగుతున్న నిర్లక్ష్య దోరిణిల పట్ల సంపూర్ణ అవగాహన కల్పించడం, వేధించిన కుటుంబ సభ్యులను/సమాజాన్ని కఠిన చట్టాల అమలుతో కట్టడి చేయడం నిరంతరం యజ్ఞంగా కొనసాగాలి. వృద్ధులు అనుభవ నిధులని, పిల్లలకు వారి మార్గ నిర్దేశనం రేపటి నైతిక సమాజ నిర్మాణానికి గట్టి పునాది అని మరిచి పోరాదు. వృద్ధాప్యం అంటే మరో బాల్యమని, పిసివాళ్లల వలె వృద్ధులను కంటికి రెప్పలా కాపాడాలని, వృద్ధుల అభిప్రాయాలకు విలువ ఇవ్వాలని నేటి డిజిటన్ స్మార్ట్ సమాజానికి అవగాహన కల్పించాలి. నాలుగు గోడల మధ్య నలుగుతున్న పండుటాకులను సంతోషంగా ఉంచడానికి మనందరం పూనుకోవాలి. వృద్ధులు సంపాదించిన స్థిరచరాస్థులను ఆస్తులను అనుభవిస్తూ, వారి శక్తికి మించిన పలు పనులను అప్పగిస్తూ తల్లితండ్రులను సహితం అకారణంగా ధూషిస్తూ, నిరాదరణకు గురిచేస్తూ, అవమానపరుస్తూ, ఒంటరిగా వదిలేస్తూ, అనాథలుగా మార్చడం సర్వసాధారణం అయ్యింది.

**వృద్ధుల వేధింపులకు అవగాహనే ఔషధం:**

ప్రపంచ వృద్ధుల వేధింపుల అవగాహన దినం వేదికగా విద్యాలయాల్లో వృద్ధుల పట్ల అవగాహన కల్పించడం, ఆన్‌లైన్/ఆఫ్‌లైన్ సమావేశాలు నిర్వహించడం, వృద్ధుల హక్కులను కాపాడే సంస్థలను ఆర్థికంగా బలోపేతం చేసస్తూ ప్రోత్సహించడం, వృద్ధులను హింసించే వ్యక్తులకు చట్ట పరిధిలో శిక్షించడం, మీడియా ద్వారా అవగాహన కల్పించడం, వృద్ధులకు అవసర చేయూతనివ్వడం, వృద్ధుల సంరక్షణకు సంబంధించిన మౌళిక శిక్షణలు ఏర్పాటు చేయడం లాంటి పలు చర్యలు/ కార్యక్రమాలు నిర్వహించాలి. పిల్లల పెంపకంలోని సంస్కారాలే వృద్ధులకు రక్షణగా నిలుస్తాయి. పిల్లల పట్ల అవ్యాజమైన ప్రేమలే వృద్ధాప్యంలో వారికి శాపంగా మారుతున్నాయి. తల్లితండ్రుల్ని వదిలించుకోవడానికే సంతానం దురాలోచనలు చేస్తున్నది. కడదాకా కళ్ళల్లో పెట్టుకొని పోషించాల్సిన కన్న కొడుకులు సహితం బయటకు నెట్టేసే విచిత్ర రోజులు వచ్చాయని వృద్ధ తల్లితండ్రులు కూడా గమనించాలి. రెక్కలు వచ్చాక ఆస్తిపాస్తులను సంకన పెట్టుకొని ముసలి అమ్మనాన్నల్ని అనాథలుగా చేసి ఎగిరిపోయే సంతాన విష సంస్కృతి పెరగడం సమాజానికి శాపంగా మారుతున్నది.

తండ్రిని చూసి ఆడ కూతురు, తల్లిని చూసి సుపుత్రుడు సంస్కార సుగంధాలు నేర్చుకుంటారు. అమ్మలా ఎవరూ ప్రేమించరని, నాన్న వలె ఎవ్వరూ కాపాడలేరని తెలుసుకొని మన వయోవృద్ధులకు మనమే ఊతకర్రలవుదాం, కడదాకా వారిని పువ్వుల్లో పెట్టి కాపాడుకుందాం.

– డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి,
99497 00037

# కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రిగా కింజరాపు రామ్మోహన్ నాయుడు బాధ్యతల స్వీకారం



న్యూఢిల్లీ, జూన్ 14 :కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రిగా శ్రీ కింజరాపు రామ్మోహన్ నాయుడు ఇవాళ న్యూఢిల్లీలో పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ శాఖతోపాటు సహకార మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి శ్రీ మురళీధర్ మోహోల్, పౌర విమానయాన శాఖ కార్యదర్శి శ్రీ వుమ్లున్‌మాంగ్ వుల్నామ్, ఇతర సీనియర్ అధికారులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా శ్రీ నాయుడు మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ– పౌర విమానయానం కీలక మంత్రిత్వ శాఖ బాధ్యతలను తనకు అప్పగించిన ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. శక్తిమంతుడైన, యువ నేతను ఎంచుకోవడం ముందుచూపుగల ఆయన దార్శనికత విధానాన్ని సూచిస్తున్నదని చెప్పారు. ఆ మేరకు రాబోయే 25 ఏళ్లలో విమానయాన రంగ భవితను తీర్చిదిద్దడంపై ఆయనకుగల దూరదృష్టి గురించి నొక్కిచెప్పారు. ఆంధ్రప్రదేశ్... ప్రత్యేకించి శ్రీకాకుళం ప్రజల విశేష మద్దతు తనకు లభించడం అదృష్టమని శ్రీ నాయుడు వ్యాఖ్యానించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలుపుతూ, తన ఎదుగుదలలో తండ్రి దివంగత కింజరాపు ఎర్రన్నాయుడు పోషించిన పాత్రను గుర్తు చేసుకున్నారు.

దేశంలో 'విమానయాన సౌలభ్య వాతావరణ' కల్పనతోపాటు ప్రతి పౌరుడికీ గగనయాన సౌకర్యం, లభ్యతకు కృషి చేయడమే తన ప్రాథమ్యాలని శ్రీ నాయుడు స్పష్టం చేశారు. అలాగే 2, 3వ అంచె నగరాలపై దృష్టి సారిస్తూ దేశంలో ప్రతి మూలకూ విమానయాన ప్రయోజనాలు చేరేలా చూస్తామని నొక్కిచెప్పారు. "వికసిత భారత్"పై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దార్శనికతకు అనుగుణంగా భారత విమానయాన రంగంలో తక్షణ ప్రగతి సాధనకు మేము 100 రోజుల కార్యాచరణ ప్రణాళికను రూపొందించి, అమలు చేయబోతున్నాం" అని శ్రీ నాయుడు తెలిపారు. అలాగే "భారతదేశం 2047లో స్వాతంత్ర్య శతాబ్ది ఉత్సవాలకు సిద్ధమయ్యేనాటికి వికసిత భారత్ దీర్ఘకాలిక స్వప్న సాకారానికి ఈ ప్రణాళిక పునాది రాయి అవుతుంది" అన్నారు. ప్రయాణికుల అనుభవం మెరుగుపరచడంలో సాంకేతిక పరిజ్ఞాన వినియోగం ప్రాధాన్యాన్ని కేంద్రమంత్రి ఈ సందర్భంగా నొక్కిచెప్పారు. తదనుగుణంగా ప్రయాణికుల సమస్యలను సమర్థంగా పరిష్కరించే దిశగా కృత్రిమ మేధ పరిజ్ఞానం సహా సామాజిక మాధ్యమాలను సద్వినియోగం చేసుకునే ప్రణాళికను రూపొందిస్తామన్నారు. మొత్తంమీద మంత్రిత్వ శాఖ విధాన నిర్ణయాలన్నిటా ప్రయాణిక సౌకర్యం, సౌలభ్యాలకు ప్రాధాన్యం ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు.

గగనయాన అనుసంధానం పెంపు, పర్యావరణ హిత పద్ధతులకు ప్రోత్సాహం, దేశవ్యాప్తంగా మౌలిక సదుపాయాల అభివృద్ధిని వేగిరపరచడం వంటివి లక్ష్యంగా నిర్దిష్ట కార్యక్రమాలను చేపడతామని శ్రీ నాయుడు విశదీకరించారు. ఈ లక్ష్యాల సాధనలో రాష్ట్ర ప్రభుత్వాలు, పరిశ్రమతోపాటు కూటమి భాగస్వాములతో సంయుక్తంగా కృషి చేస్తామని ఉద్ఘాటించారు. ముఖ్యంగా విజయనగరం జిల్లా భోగాపురంలో కొత్త విమానాశ్రయ నిర్మాణం పూర్తి చేయడంపై తన వ్యక్తిగత నిబద్ధతను మంత్రి నొక్కిచెప్పారు. భారతదేశాన్ని ప్రపంచంలోనే అగ్రగామి దేశీయ విమానయాన మార్కెట్‌గా తీర్చిదిద్దడంపై ప్రభుత్వ అకుంఠిత అంకితభావాన్ని కేంద్ర మంత్రి పునరుద్ఘాటించారు. సుసంపన్న, వికసిత భారతదేశ నిర్మాణానికి 'ఎన్‌డిఎ' సుస్థిర, శక్తిమంతమైన నాయకత్వాన్ని అందించగలదని దృఢ విశ్వాసం వ్యక్తం చేశారు.

# పింఛన్ పథకానికి పేరు మార్పు - ఎన్టీఆర్ భరోసాగా నామకరణం

అమరావతి, జూన్ 14 :ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పింఛన్ పథకానికి వైఎస్సార్ పేరు తొలగించి ఎన్టీఆర్ భరోసాగా పేరు పునరుద్దరణ చేస్తున్నట్లు సీఎస్ నీరభ్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు.

అలాగే, పెన్షన్ల పెంపుపై జీవో జారీ చేశారు. ఇకపై ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం పేరుతో ఏపీలో పెన్షన్ల స్కీం చంద్రబాబు సర్కార్ అమలు చేయనుంది. 3 వేల రూపాయలుగా ఉన్న పెన్షన్ను రూ. 4 వేలకు పెంచేశారు.

అలాగే, వృద్ధులు, వితంతువులు, చేనేత, కల్లుగీత, మత్సకార, ఒంటరి మహిళ, డప్పు కళాకారులు, ట్రాన్స్ జెండర్ వంటి వారికి పెంచిన 4 వేల రూపాయల పెన్షన్ అందించనున్నారు.

అలాగే, దివ్యాంగులకు 3 వేల నుంచి 6 వేల రూపాయలకు పెంచుతున్నట్లు చంద్రబాబు ప్రభుత్వం పేర్కొంది. పూర్తి స్థాయి దివ్యాంగులకు ఇచ్చే 5 వేల నుంచి 15 వేల రూపాయలకు పెంచినట్లు ఏపీ సర్కార్ తెలిపింది.

తీవ్రమైన అనారోగ్యంతో బాధపడే వారికి రూ. 5 వేల నుంచి రూ. 10 వేలకు పెన్షన్ పెంపు.. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ ఉత్తర్వులను జారీ చేశారు. పెంచిన పెన్షన్ తొందరలోనే అందిస్తామని వెల్లడించారు.


వురిమళ్ల ఫౌండేషన్ - అక్షరాల తోవ సంయుక్త ఆధ్వర్యంలో....

జాతీయ స్థాయి కథలు, కవితల పోటీలు – 2024

'వురిమళ్ల శ్రీరాములు' స్మారక కథల పోటీలు :
- కథ చేతిరాతలో 5 పేజీలకు మించరాదు.
  డి.టి.పి. చేసినచో 3 పేజీలకు మించరాదు.
- అంశం : ఏదైనా సామాజికాంశం
- హామీపత్రం విడిగా రాసి, జతచేయాలి.

నిబంధనలు :

'వురిమళ్ల పద్మజ' స్మారక కవితల పోటీలు :
- కవిత 25 లైన్లకు మించరాదు.
- అంశం : ఏదైనా సామాజికాంశం
- హామీపత్రం విడిగా రాసి, జతచేయాలి.

2024 సంవత్సరానికి గాను "వురిమళ్ల ఫౌండేషన్ - అక్షరాల తోవ" సంయుక్త నిర్వహణలో జాతీయస్థాయి కథలు, కవితలు పోటీలు నిర్వహించనున్నారు.

'వురిమళ్ల శ్రీరాములు' స్మారక కథల పోటీలలో ప్రథమ బహుమతి రూ. 5000/-, ద్వితీయ బహుమతి రూ. 4000/-, తృతీయ బహుమతి రూ. 3000/- లతో పాటు రెండు కన్సలేషన్ బహుమతులు 1000/- ల చొప్పన విజేతలకు ఇవ్వబడును.

'వురిమళ్ల పద్మజ' స్మారక కవితల పోటీలలో ప్రథమ బహుమతి రూ. 4000/-, ద్వితీయ బహుమతి రూ. 3000/-, తృతీయ బహుమతి రూ. 2000/- లతో పాటు రెండు కన్సలేషన్ బహుమతులు 1000/- ల చొప్పన విజేతలకు ఇవ్వబడును.

వీటితో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సాహిత్యంలో విశేష కృషి చేస్తున్న వారిలో ఒకరికి "భోగోజు పురుషోత్తం-సముద్రమ్మ" గార్ల సాహితీ పురస్కారంతో పాటు రూ. 10,000/- నగదు బహుమతి అందజేయబడుతుంది.

కవితలు, కథలు పంపాల్సిన చివరి తేది : 30 జూన్ 2024

కథలు, కవితలు పంపాల్సిన చిరునామా :
రాచమళ్ళ ఉపేందర్, స్టార్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్, శాంతి లాడ్జి ఎదురుగా, స్టేషన్‌రోడ్, ఖమ్మం - 507001. సెల్ : 98492 77968

పూర్తి వివరాలకు : వురిమళ్ల పౌండేషన్ వ్యవస్థాపకురాలు : వురిమళ్ల సునంద, సెల్ : 9441815722


# జి7 అపులియా సమిట్ లో పాలుపంచుకోవడానికి ఇటలీకి బయలుదేరి వెళ్లే కంటే ముందుప్రధాన మంత్రి జారీ

న్యూఢిల్లీ, జూన్ 14 :ప్రధాని జియోర్జియా మెలోని గారు ఆహ్వానించిన మీదట, 2024 జూన్ 14 వ తేదీ న జి–7 అవుట్‌రీచ్ సమిట్ లో పాలుపంచుకోవడం కోసం ఇటలీ లో అపులియా ప్రాంతాని కి నేను బయలుదేరి వెళ్తున్నాను.

వరుస గా నా మూడో పదవీకాలం లో జి–7 శిఖర సమ్మేళనం కోసమని ఇటలీ కి ఇదే నా తొలి సందర్శన. ఈ విషయం నాకు సంతోషాన్ని కలిగిస్తోంది. 2021 వ సంవత్సరం లో జి–20 సమిట్ కోసం నేను ఇటలీ కి వెళ్ళడాన్ని నేను స్నేహపూర్ణం గా గుర్తు కు తెచ్చుకొంటున్నాను. ప్రధాని జియోర్జియా మెలోని గారు క్రిందటి సంవత్సరం లో భారతదేశాని కి రెండు సార్లు విచ్చేయడంతో మన ద్వైపాక్షిక కార్యక్రమాల అమలు కు జోరు మరియు విస్తృతి జతపడ్డాయి. భారతదేశం– ఇటలీ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని స్థిరీకరించుకోవడం కోసం, ఇండియా–పసిఫిక్ ప్రాంతం లోను, మధ్యదరా ప్రాంతంలోను సహకారాన్ని పెంపొందింప చేసుకోవడం కోసం మేము కట్టుబడి ఉన్నాము.

అవుట్ రీచ్ సెశన్ లో చర్చలను చేపట్టే కాలం లో, ఆర్టిఫిశల్ ఇంటెలిజెన్స్ (ఎఐ), శక్తి, ఆఫ్రికా, ఇంకా మధ్యదరా అంశాల పైన దృష్టిని కేంద్రీకరించడం జరుగుతుంది. భారతదేశం అధ్యక్షతన జరిగిన జి–20 శిఖర సమ్మేళనం తాలూకు ఫలితాలకు మరియు త్వరలో జరుగనున్న జి7 శిఖర సమ్మేళనం పరిణామాలకు మధ్య మరింత అధిక సమన్వయాన్ని తీసుకువచ్చేందుకు మరియు వికాస శీల (గ్లోబల్ సౌత్) దేశాల కు కీలకం గా ఉన్నటువంటి అంశాల పైన చర్చోపచర్చలను జరిపేందుకు ఇది ఒక అవకాశం గా ఉండగలదు. శిఖర సమ్మేళనం లో పాలుపంచుకోనున్న ఇతర నేతల తో భేటీ అవ్వాలని కూడా నేను ఆశ పడుతున్నాను.

# వయనాడ్ ఎంపిగా ప్రియాంకా గాంధీ పోటీ?

న్యూ డిల్లీ జూన్ 14 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ ప్రియాంకా గాంధీ వయనాడ్ ఎంపిగా పోటీ చేసేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది.

ఇటీవల జరిగిన లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ.. కేరళలోని వయనాడ్, యూపీలోని రాయ్ బరేలీ రెండు పార్లమెంట్ స్తానాల్లో పోటీ చేసి గెలుపొందిన సంగతి తెలిసిందే.

అయితే, రాహుల్ వయనాడ్ స్థానానికి రాజీనామా చేయనున్నారని ప్రచారం జరుగుతోంది. ఈ స్థానం నుంచి ప్రియాంకా గాంధీ బరిలోకి దిగనున్నట్లు సమాచారం. కాగా, ఎన్నికల్లో ప్రియాంకా గాంధీ..కాంగ్రెస్ తరుపున విస్తృతంగా ప్రచారం చేశారు. అయితే, ఆమె ఇంతవరకు ఎన్నికల్లో పోటీ చేయలేదు.

# ఎపి టిడిపి అధ్యక్ష రేస్ లో పల్లా శ్రీనివాస్..

అమరావతి, జూన్ 14 :ఏపీ టీడీపీ కొత్త అధ్యక్షుడిగా పల్లా శ్రీనివాస్‌రావును అధిష్ఠానం నిర్ణయించే అవకాశాలున్నాయి. ఈ మేరకు ఒకటి , రెండు రోజుల్లో జాతీయ అధ్యక్షుడు, సీఎం చంద్రబాబు నాయుడు.. పల్లా శ్రీనివాస్ నియామకాన్ని ప్రకటించనున్నారని సమాచారం. ప్రస్తుతం రాష్ట్ర అధ్యక్షుడిగా కొనసాగుతున్న అచ్చెన్నాయుడుకు చంద్రబాబు కొత్త ప్రభుత్వంలో వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖల మంత్రిగా బాధ్యతలు దక్కాయి. దీంతో ఆయన టీడీపీ వ్యవహారాలపై పూర్తిస్థాయిలో ఫోకస్ పెట్టే అవకాశం లేదు. ఈ నేపథ్యంలో అచ్చెన్నాయుడు స్థానంలో మరో సీనియర్ నేతకు ఏపీ పగ్గాలు అప్పగించేందుకు చంద్రబాబు కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. ఇందులో భాగంగా గాజువాక నుంచి గెలిచిన టీడీపీ సీనియర్ నేత పల్లా శ్రీనివాసరావు పేరు పరిశీలిస్తున్నారని తెలుస్తోంది.

గాజువాక ఎమ్మెల్యేగా రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీతో పల్లా శ్రీనివాస్ గెలుపొందారు. వైసీపీ అభ్యర్థి గుడివాడ అమర్‌నాథ్‌పై ఆయన ఏకంగా 95, 235 ఓట్లతో మెజారిటీతో గెలిచారు. శ్రీనివాస్ అభ్యర్థిత్వంపై ఇప్పటికే చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారని కూడా చెబుతున్నారు.

# ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుపై చంద్రబాబుకు న్యాయవాదుల కృతజ్ఞతలు




కర్నూలు, జూన్ 14 : ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేసినందుకు కర్నూలు జిల్లాలో న్యాయవాదులు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు అభినందనలు తెలియజేశారు.

ఈ మేరకు ఇవాళ కర్నూల్ నగరంలోని జిల్లా న్యాయస్థానం ఎదుట న్యాయవాదులు ఫ్లెక్సీలు, బ్యానర్లు ప్రదర్శించారు.

గత ప్రభుత్వంలో అమలు చేసిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను వ్యతిరేకించిన సంగతి విధితమే. ఈ యాక్ట్ ను రద్దు చేయాలని గతంలో న్యాయవాదులు నెలరోజులపాటు కర్నూలులో ఉద్యమం నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు బాధ్యతలు చేపట్టగానే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేస్తూ సంతకం చేసిన సంగతి విధితమే. దీంతో న్యాయవాదులు ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఫ్లెక్సీలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు మునిస్వామి, దాశెట్టి శ్రీనివాసులు, దామోదరం, ఎమ్మెస్ కే నాయుడు, తదితరులున్నారు.

# ఇపిఎఫ్ఒలో సంస్కరణలపై జరిగిన సమీక్ష సమావేశానికి అధ్యక్షత వహించిన శ్రమ మంత్రిత్వ శాఖ కార్యదర్శి

న్యూఢిల్లీ, జూన్ 14 :ఇపిఎఫ్ఒ లో సంస్కరణల పై 2024 జూన్ 13 వ తేదీ న జరిగిన ఒక సమీక్ష సమావేశాని కి శ్రమ మరియు ఉపాధి ల మంత్రిత్వ శాఖ యొక్క కార్యదర్శి శ్రీమతి సుమిత డావ్ రా అధ్యక్షత ను వహించారు. ఈ సమావేశం లో సెంట్రల్ ప్రావిడెంట్ ఫండ్ కమిశనర్ (సిపిఎఫ్‌సి) శ్రీమతి నీలమ్ శమి రావు, శ్రమ మరియు ఉపాధి ల మంత్రిత్వ శాఖ కు మరియు ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ (ఇపిఎఫ్ఒ) కు చెందిన ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

క్లెయిము ల పరిష్కారానికి ఆటోమేటిక్ పద్ధతి ని ప్రవేశపెట్టడం మరియు క్లెయిము లు తిరస్కరణ కు లోనయ్యే సందర్భాల ను తగ్గించడం కోసం ఉద్యోగి భవిష్య నిధి సంస్థ (ఇపిఎఫ్ఒ) తీసుకొన్న ఇటీవలి చర్యల ను శ్రీమతి సుమిత డావ్ రా ప్రశంసించారు. క్లెయిముల ను త్వరిత గతి న పరిష్కరించడం, అనారోగ్యం, విద్య, వివాహం మరియు గృహ నిర్మాణం ల కోసం ఒక లక్ష రూపాయల వరకు విలువైన అడ్వాన్సుల ను ఆటో సెటిల్‌మెంట్ పద్ధతి లో పరిష్కరించడం అనే సంస్కరణల ను ఇపిఎఫ్ఒ ఆచరణ లోకి తీసుకు వచ్చింది. దాదాపు గా 25 లక్షల సంఖ్య లో అడ్వాన్స్ క్లెయిముల ను ఆటో మోడ్ లో పరిష్కరించడమైంది. ఇంతవరకు పరిష్కరించినటువంటి అస్వస్థత సంబంధి క్లెయిము ల లో 50 శాతాని కి పైగా క్లెయిముల ను ఆటో మోడ్ లో పరిష్కరించడమైంది. దీనితో పెద్ద సంఖ్య లో క్లెయిము ల యొక్క పరిష్కారం ఇప్పుడు మూడు రోజుల లోపల పూర్తి అవుతున్నది.

సభ్యుల కు చెందిన కెవైసి ఆధార్ తో ముడి పడిన ఖాతా ల విషయం లో బ్యాంకు ఖాతా చెక్ బుక్/పాస్ బుక్ ల అప్ లోడింగ్ ఆవశ్యకత ను సమాప్తం చేసేయడమైంది; దీని తో గత నెల రోజుల లో సుమారు గా 13 లక్షల క్లెయిముల లో ధ్రువీకరణ అగత్యం తప్పింది.

ఇపిఎఫ్ఒ అసంపూర్తి గా ఉన్న కేసుల ను వాపసు చేయడం మరియు అర్హత లేని కేసుల ను త్రోసిపుచ్చడం కోసం సభ్యులు ఇట్టే అర్థం చేసుకొనేటట్లుగా ఆయా ఫైళ్ళ పై వ్రాసే వ్యాఖ్యల ను సైతం తగ్గించడం తో పాటు క్రమబద్ధం కూడా చేసింది.

ఆటో ట్రాన్స్ ఫర్ ల సంఖ్య కూడ 2024 ఏప్రిల్ లో రెండు లక్షలు గా ఉన్నవి కాస్తా మూడింతలై 2024 మే నెల వచ్చేసరికి ఆరు లక్షల కు చేరుకొన్నాయి. వ్యవస్థాగత సంస్కరణల విషయం లో ఏదైనా సమస్య ఎదురైన తరువాత ఆ సమస్య విషయం లో తగిన చర్యల ను చేపడుదామన్న వైఖరి కి బదులుగా ముందస్తుగానే తదనుగుణమైన చర్యల ను తీసుకోవడాన్ని కొనసాగించవలసింది గా ఇపిఎఫ్ఒ కు శ్రీమతి సుమిత డావ్ రా సూచించారు.

ప్రతి ఒక్క సభ్యుని కోసం యుఎఎన్ ఆధారితమైన సింగల్ అకౌంటింగ్ సిస్టమ్, క్లెయిముల ను వేగం గా పరిష్కరించడం కోసం మానవ జోక్యాన్ని కనీస స్థాయి కి పరిమితం చేయడం మరియు ప్రక్రియ లో ఆటోమేశన్ వంటి చర్యల తో ఇపిఎఫ్ఒ తన సేవల సంబంధి సాఫ్ట్ వేర్ లో మార్పు చేర్పుల ను చేపడుతున్నది. క్రొత్త సాఫ్ట్ వేర్ ను సెంటర్ ఫార్ డివెలప్‌మెంట్ ఆఫ్ అడ్వాన్స్ డ్ కంప్యూటింగ్ (సిడిఎసి) యొక్క సలహాల తో రూపొందించడం జరుగుతున్నది.

సామాజిక సురక్ష కవచం యొక్క విస్తరణ మరియు 'జీవించడం లో సౌలభ్యం', ఇంకా 'వ్యాపారం చేయడం లో సౌలభ్యం' ల కోసం సరిక్రొత్త కార్యక్రమాల ను చేపట్టవలసిన అవసరం ఉందని సమీక్ష సమావేశం ప్రముఖం గా ప్రకటించింది. లిటిగేశన్ మేనేజ్‌మెంట్ లో మరియు ఆడిట్ లో నిర్వహణ పరమైన సంస్కరణ ల అంశం కూడ సమావేశం లో చర్చించడమైంది.

ఒక ప్రభావ వంతమైన సామాజిక సురక్ష వ్యవస్థ కోసం అధికారులు సన్నిహిత సమన్వయం తో పని చేయవలసిందని శ్రీమతి సుమిత డావ్ రా కోరారు.

# త్రికోణాసన ను గురించిన వీడియో క్లిప్ నుశేర్ చేసిన ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, జూన్ 14 :'త్రికోణాసన', మరో మాట లో చెప్పాలి అంటే త్రికోణాన్ని పోలినటువంటి భంగిమ ను గురించిన ఒక వీడియో క్లిప్ ను ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ రోజు న శేర్ చేస్తూ, ఈ విధమైన యోగాసనాన్ని అభ్యాసం చేస్తే శరీరం లో ఎగువ భాగం తో పాటు ఏకాగ్రత కూడ మెరుగు పడుతుందని, కాబట్టి త్రికోణాసన ను అభ్యాసం చేయ వలసిదిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

యోగ అంతర్జాతీయ దినం యొక్క పదో సంచిక కు ఇంకా కొన్ని రోజులే ఉండగా ప్రధాన మంత్రి శేర్ చేసిన ఈ క్లిప్, మనిషి నిలబడి ఆచరించవలసిన త్రికోణాసన తాలూకు దశలను వివరంగా చాటిచెబుతూంది.

"భుజాలు, వీపు తో పాటు గా ఏకాగ్రత ను కూడ మెరుగుపంచుకోవడం కోసం త్రికోణాసన ను అలవాటు చేసుకోండి."

"త్రికోణాసనం యొక్క ఆచరణ తో వీపునకు, భుజాలకు బలం సమకూరుతుంది, అలాగే ఏకాగ్రత ను పెంచడం లో కూడ ఇది ఎంతో సహాయకారి అవుతుంది." అని పేర్కొన్నారు.

# ఉత్పాదకతను, రైతుల ఆదాయాన్ని పెంచే మరియు ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించే పరిశోధనలపై ప్రత్యేక దృష్టి - శ్రీ చౌహాన్




న్యూఢిల్లీ, జూన్ 14 :కేంద్ర వ్యవసాయ ఉ రైతుల సంక్షేమం మరియు గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ శివరాజ్ సింగ్ చౌహాన్ వ్యవసాయ పరిశోధన ప్రణాళికకు సంబంధించి వ్యవసాయ పరిశోధన మరియు విద్యా శాఖ, వ్యవసాయం మరియు రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ సీనియర్ అధికారులతో ఈరోజు వివరంగా చర్చించారు. 113 రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లపై కేంద్ర మంత్రి మాట్లాడుతూ, "ఈ పని ముఖ్యమైనదని మరియు మనకు నెట్‌వర్క్ ఉండాలని మరియు మా నెట్‌వర్క్ ఆశించిన ఫలితాలను ఇవ్వగలిగిందా, అది సరిగ్గా పనిచేస్తుందా లేదా అనే విషయాన్ని మనం అంచనా వేయాలి. సృష్టించబడింది మరియు ఖాళీలు ఉ ంటే వివరాల నివేదికను సమర్పించాలి. ఆయన ఇంకా మాట్లాడుతూ, "మేము లక్ష్యాలను నిర్దేశించుకొని వాటిని సాధించడంలో విజయవంతమైతే, మనం కొత్త విప్లవాన్ని తీసుకురాగలము, ఇది లేకుండా మనం ముందుకు సాగలేము. కొన్నిసార్లు వీరు తప్పనిసరిగా మా లక్ష్యాలు ఏమిటి, మా లక్ష్యాలు ఏమిటి, మేము ఎంత సాధించాము, మనం తక్కువ సాధించగలిగితే, పూరించవలసిన ఖాళీలు ఏమిటి. ఇలా చేయడం ద్వారా 2047 నాటికి మనం నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధిస్తాం.. 2047లో లక్ష్యాన్ని నిర్దేశించుకుంటే 2026లో మన లక్ష్యాలు ఏమిటి, 2026లో ఎంత సాధించారు, 2027లో ఎంత సాధించారు అని కూడా నిర్దేశించుకోవాలి.

దేశంలోని మిగిలిన ప్రాంతాలతో పోలిస్తే జార్ఖండ్‌లో సాగునీరు, సాగునీరు లేని ప్రాంతాల్లో ఉత్పాదకత ఎంత తక్కువగా ఉందో దానిపై కృషి చేయాల్సిన అవసరం ఉందని కేంద్ర మంత్రి అన్నారు. ఉత్పాదకతను సమతుల్యం చేసేందుకు ప్రచారం నిర్వహించాలి.

కేంద్ర మంత్రి, శాఖాపరమైన ప్రణాళికలోని అన్ని అంశాలను అర్థం చేసుకుంటూ, రైతుల ఉత్పాదకత మరియు ఆదాయాన్ని పెంచే పరిశోధనలపై దృష్టి పెట్టాలని మరియు ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించాలని ఆదేశాలు ఇచ్చారు. వివిధ వర్గాల రైతులలో బయో ఫోర్టిఫైడ్ రకాల పంటల విత్తనాలను ప్రోత్సహించేందుకు కృషి చేయాలన్నారు. అన్ని ప్రాంతాలలో పంటల ఉత్పాదకతలో సమతుల్యత ఉండేలా కృషి చేయాలని మంత్రి అన్నారు.

కేంద్ర వ్యవసాయ మరియు రైతుల సంక్షేమ శాఖ సహాయ మంత్రి శ్రీ రామ్ నాథ్ ఠాకూర్ మరియు శ్రీ భగీరథ్ చౌదరి, వ్యవసాయ కార్యదర్శి శ్రీ మనోజ్ అహుజా మరియు వ్యవసాయ పరిశోధన మరియు విద్యా శాఖ కార్యదర్శి మరియు ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ డైరెక్టర్ జనరల్ డా. ఈ సమావేశంలో హిమాన్షు పాఠక్ కూడా పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ లో ఘోర రోడ్డు ప్రమాదం.. ఆరుగురు మృతి

విజయవాడ జూన్ 14 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );ఆంధ్రప్రదేశ్ లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. డీసీఎం-అశోక్ లైలాండ్ వాహనం ఢీనడంతో ఆరుగురు మృతి చెందారు. ఈ ఘటన కృష్ణా జిల్లా పెడన మండలంలోని కృత్తివెన్ను దగ్గర చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో రెండు వాహనాల డ్రైవర్లతో సహా ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. ఘటనాస్థలంలోనే ఐదుగురు చనిపోగా.. ఆస్పత్రికి తరలిస్తుండగా మరొకరు మృతి చెందారు. మృతుల్లో ఐదుగురిని పశ్చిమ గోదావరి జిల్లా తాళ్లరేవు వాసులుగా గుర్తించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పోకిరీలు వేధిస్తే నిర్భయంగా ఫిర్యాదు చేయండి- సీపీ తరుణ్ జోషి



హైదరాబాద్, జూన్ 14 : బాలికలను, మహిళలను వేధించే పోకిరిలను రాచకొండ షీ టీమ్స్ పోలీసులు వదిలిపెట్టే ప్రసక్తే లేదని, మహిళలు నిర్భయంగా ఫిర్యాదు చేయాలని రాచకొండ సీపీ డా.తరుణ్ జోషితెలిపారు. బస్టాండ్‌లు, రైల్వే స్టేషన్లు, మెట్రో స్టేషన్లు, స్కూళ్లు, కాలేజీలు, కూరగాయల మార్కెట్లు, బహిరంగ ప్రదేశాల్లో మఫ్టీలో తిరుగుతూ షీటీమ్స్ డెకాయ్ ఆపరేషన్లు చేస్తున్నారని, బాలికలను, మహిళలను వెంబడించే, వేధించే పోకిరీల చేష్టలను సాక్ష్యాధారాలతో సహా పట్టుకొని న్యాయస్థానంలో హాజరు పరుస్తూ, వారిని, వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ ఇస్తున్నారన్నారు.

రాచకొండ ఉమెన్ సేఫ్టీ వింగ్, షీ టీమ్స్ ఆధ్వర్యంలో ఈవ్ టీజర్లకు ఈరోజు రాచకొండ క్యాంప్ కార్యాలయంలో కౌన్సిలింగ్ నిర్వహించారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలో మహిళలను, యువతులను వేధింపులకు గురిచేస్తున్న 147 (మేజర్స్-87, మైనర్స్-60) మందిని షీ టీమ్స్ పట్టుకున్నారు. వారికి ఎల్‌బి నగర్ సీపీ క్యాంప్ ఆఫీస్ (ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆఫీసు) లో, కౌన్సిలర్స్ తో వారి కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించారు. గత నెల తేదీ 16 నుండి 31 వరకు 183 ఫిర్యాదులు అందాయని, రాచకొండ విమెన్ సేఫ్టీ వింగ్ డీసీపీ టి.ఉషా విశ్వనాథ్ తెలిపారు. ఫిర్యాదులపై విచారణ చేపట్టి దర్యాప్తు పూర్తి చేశామన్నారు. ఈ కార్యక్రమంలో విమెన్ సేఫ్టీ వింగ్ డి.సి.పి టి.ఉషా విశ్వనాథ్, ఏసీపీ వెంకటేశం, అడ్మిన్ ఎస్ఐ రాజు షీ టీమ్స్ సిబ్బంది, కౌన్సిలర్స్ పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సు కింద పడి ఇంటర్ విద్యార్థిని దుర్మరణం..

హైదరాబాద్, జూన్ 14 :మధుర నగర్ పోలీసు స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదం జరిగింది. ఆర్టీసీ బస్సులో నుంచి ఓ విద్యార్థిని కాలుజారి పడింది. దీంతో ఆమె బస్సు చక్రాల కింద పడి ప్రాణాలు కోల్పోయింది. ఆర్‌టీసీ బస్సు డ్రైవర్ అప్రమత్తమై బస్సును నిలిపి వేశాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు.

మృతురాలిని యూసుఫ్‌గూడలో ఉన్న మాస్టర్స్ కాలేజీలో ఇంటర్ ఫస్టియర్ చదువుతున్న మెహరీన్‌గా పోలీసులు గుర్తించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ రోడ్డు ప్రమాద ఘటనకు సంబంధించిన దృశ్యాలు సీసీటీవీ కెమెరాల్లో రికార్డయ్యాయి.

# పవన్ కల్యాణ్‌కు అధిక ప్రాధాన్యం-ఆరు శాఖలతో అగ్రతాంబులం

అమరావతి, జూన్ 14 :ఎపిలో అధికార టిడిపి కూటమి అధికారంలో వచ్చేందుకు విశేష కృషి చేసిన జనసేన అధినేత పవన్ కల్యాణ్ కు తన మంత్రి వర్గంలో అధిక ప్రాధాన్యం ఇచ్చారు చంద్రబాబు?.ఉప ముఖ్య మంత్రి హోదాతో పాటు జనసేనానికి కీలకమైన పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధితోపాటు.. గ్రామీణ నీటి సరఫరా, పర్యావరణం, అడవులు, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖలను పవన్‌కు కేటాయించారు చంద్రబాబు. పవన్ కు ఆరు శాఖలను అప్పగించి తన అభిమానాన్ని చాటుకున్నారు టిడిపి అధినేత..

అలాగే జనసేన మంత్రులకు సైతం చంద్రబాబు ప్రాధాన్యత శాఖలనే ఇచ్చారు? సామర్లకోట నుంచి గెలుపొందిన కందుల దుర్గేష్ కే సినిమాటోగ్రఫితో పాటు పర్యాటక శాఖను ఇవ్వగా, తెనాలి నుంచి విజయం సాధించిన నాదేండ్ల మనోహర్ కు ఆహార , పౌర సరఫరాతో పాటు వినియోగదారుల వ్యవహారాల శాఖను కేటాయించారు..

పవన్ కు, మంత్రులకు చందబాబు విషెస్..

ఏపీ మంత్రులకు నేడు శాఖలు కేటాయించారు. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్పందించారు. ప్రజలకు సుపరిపాలన అందించడమే ధ్యేయంగా నూతన మంత్రుల పనితీరు ఉండాలని ఆకాంక్షిస్తున్నట్టు తెలిపారు. ప్రజా పాలనలో కొత్త అధ్యాయం మొదలవుతోందని పేర్కొన్నారు.

"ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా నియమితులైన పవన్ కల్యాణ్ కు శుభాకాంక్షలు. ఏపీ క్యాబినెట్ లోని మంత్రులు అందరికీ శాఖలు కేటాయించడం జరిగింది. వారందరికీ కూడా శుభాకాంక్షలు తెలుపుతున్నాను. మేం అందరం కలిసి రాష్ట్ర ప్రజలకు సేవ చేస్తామని, ప్రజా పాలనా శకానికి నాంది పలుకుతామని ప్రతిజ్ఞ చేశాం. మంత్రులుగా పోర్ట్ ఫోలియోలు అందుకున్న మీరు మన ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడానికి కృషి చేస్తారని గట్టిగా నమ్ముతున్నాను. ఈ పవిత్రమైన బాధ్యతలతో కూడిన ప్రస్థానాన్ని ప్రారంభిస్తున్న మీకందరికీ బెస్ట్ విషెస్ తెలియజేస్తున్నాను" అంటూ చంద్రబాబు ట్వీట్ చేశారు.

# మధిరలో రూ.2.50 లక్షల విలువైన గుట్కా పట్టివేత



ఖమ్మం, జూన్ 14 : గుట్కా నిల్వలపై మధిర పోలీసులు ఉక్కు పాదం మోపారు. శుక్రవారం మధిర టౌన్ ఎస్ఐ సంధ్య ఆధ్వర్యంలో పట్టణంలోని వర్తక సంఘం అధ్యక్షులు వేముల తిరుపతిరావు గోడౌన్ పై దాడులు నిర్వహించి గోడౌన్ లో నిల్వ ఉన్న 2.50 లక్షల విలువచేసే గుట్కాలను స్వాధీనం చేసుకొని సంబంధిత వ్యక్తిపై కేసు నమోదు చేశారు. ఈనెల 1వ తేదీన ఆంధ్రప్రభ లో గుట్కా దందా పై చర్యలేవి? నిషేధం ఉన్నా యదేచ్ఛగా గుట్కా అమ్మకాలు అనే కథనాన్ని ప్రచురించింది. అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం గత నెల మే 25 నుండి రాష్ట్రంలో గుట్కాలను నిషేధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అయితే గుట్కా నిషేధంపై ఈనెల 13వ తేదీ వరకు ఎటువంటి చర్యలు తీసుకోవద్దని సుప్రీంకోర్టు ఆదేశాలు ఉండటంతో యువత ఆరోగ్యంపై చెడు ప్రభావం చూపే గుట్కా మసాలాపై చర్యలు తీసుకునేందుకు పోలీసులు వెనకంజు వేశారు.

సుప్రీంకోర్టు ఆంక్షలు ముగిసిన మరుక్షణమే మధిర పోలీసులు రంగంలోకి దిగి గుట్కాలు అమ్ముతున్న డాన్‌లపై చర్యలు తీసుకున్నారు. వ్యాపార వర్గాలకు ఆదర్శంగా ఉండాల్సిన వర్తక సంఘం అధ్యక్షులు వేముల తిరుపతిరావు ఇటువంటి అక్రమ వ్యాపారాలు చేస్తూ పట్టు పట్టడం పట్టణంలో చర్చనీయాంశమైంది మారింది. గతంలో కూడా ఈ వ్యక్తిపై వైరాలో గుట్కాలు రవాణా చేస్తూ పట్టుబడ్డారు. మరొకసారి గుట్కాలు అమ్ముతూ ఒక సారి మరోసారి బిల్లులు లేకుండా సరుకు రవాణా చేస్తూ టాస్క్ ఫోర్స్ పోలీసులకు పట్టుబడ్డారు.

# కాకినాడలో జిల్లాలో డయేరియా..ఒకరి మృతి- 50 మందికి అస్వస్థత



అమరావతి, జూన్ 14 :కాకినాడ జిల్లాలో డయేరియా పంజా విసురుతుంది. తొండంగి మండలం కొమ్మనాపల్లిలోని గ్రామస్తులు డయేరియా బారిన పడుతున్నారు. సుమారు 50 మందికి పైగా అస్వస్థతకు గురయ్యారు. వాంతులు, విరేచనాలతో గ్రామస్తులు ఆసుపత్రిలో చేరుతున్నారు. ఇక, చికిత్స పొందుతూ ఓ మహిళ మృతి చెందింది. గ్రామ సచివాలయంలో పలువురికి వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం గ్రామంలో పరిస్థితులను డీఎంహెచ్ఓ పరిశీలించారు. వాటర్ ట్యాంక్ లో నీటిని టెస్టింగ్ కోసం పంపించారు. అలాగే, నిల్వ ఉన్న రొయ్యల కూర, మామిడి తాండ్ర తినడం వలన కొందరు అస్వస్థతకు గురయ్యారని గ్రామస్థులు చెప్తున్నారు. కాగా, దీనిపై స్పందించిన ప్రభుత్వం ఆ గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసింది.. అక్కడే అందరికి చికిత్స్ అందిస్తున్నారు..

ఈ ఘటనపై తుని ఎమ్మెల్యే యనమల దివ్య స్పందించారు. కొమ్మనాపల్లి గ్రామంలో 34 మంది అస్వస్థతకు గురయ్యారు అని తెలిపింది. అందులో పది మంది కోలుకున్నారు.. ఫుట్ పాయిజన్, వాటర్ పొల్యూషన్ అస్వస్థతకి కారణమని వెల్లడించారు.. అవసరమైతే మెరుగైన చికిత్స కోసం కాకినాడ జీజీహెచ్ కి తరలించే ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు..

# రక్తదానం చేసి.. ప్రాణదాతలవ్వండి..

నిజామాబాద్, జూన్ 14 :రోడ్డు ప్రమాదాలకు గురైన వారు, అనారోగ్యానికి గురై అత్యవసర పరిస్థితుల్లో సరైన సమయానికి రక్తం దొరక్క చాలామంది ప్రాణాలు కోల్పోతున్నారు. ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ప్రాణదాతలవ్వండని రెడ్ క్రాస్ పీఆర్ఓ రామకృష్ణ (43వ సారి రక్తదాత) కోరారు.ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ.. ఈ కష్టాలను తీర్చడానికి 2016 సంవత్సరం మే 22న జిల్లా చైర్మన్ బస్వా ఆంజనేయులు, నరాల సుధాకర్, పురుషోత్తం రెడ్డి అందరి సహకారంతో ఇందూరు బ్లడ్ డోనర్స్ గ్రూప్ ని వాట్సాప్ లో క్రియేట్ చేశామన్నారు. ఈ గ్రూపులో సుమారు 400 మంది సభ్యులు ఉన్నారు. ఎవరికైనా అత్యవసర పరిస్థితుల్లో రక్తం కావాలని మెసేజ్ చేస్తే ఈ గ్రూపులో ఉన్నవారు వెంటనే స్పందించి ఉచితంగా రక్తదానం చేసి వెళ్తుంటారన్నారు.

నిజామాబాద్ లోని ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఓ పసిపాపను రక్తదానం చేసి ప్రాణాలను కాపాడాము. దీంతో వారి తల్లిదండ్రుల ఆనందానికి అవధుల్లేవు. కొన్ని రోజుల తర్వాత ఆ పాప పుట్టినరోజు వేడుకలకు మమ్మల్ని వారి కుటుంబ సభ్యుడిగా ఆహ్వానించారు. నరాల సుధాకర్, రామకృష్ణ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొనడం జీవితంలో మర్చిపోలేని రోజు. అలాగే రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాల పాలై ఆస్పత్రిలో చికిత్స చికిత్స పొందుతు న్నాడు. చాలా అత్యవసరంగా రక్తం కావాలని ఈ గ్రూప్ ద్వారా తెలియడ ంతో వెంటనే రక్తదానం చేసి కాపాడాం.. అందువల్ల ప్రతి ఒక్కరూ తప్పకుండా రక్తదానం చేయాలని కోరారు.

# 2028-2029 నాటికి రూ. 50,000 కోట్ల విలువైన రక్షణ పరికరాలను ఎగుమతి చేయడమే లక్ష్యం

న్యూఢిల్లీ, జూన్ 14 :శ్రీ రాజ్‌నాథ్ సింగ్ జూన్ 13, 2024న వరుసగా రెండవసారి రక్షా మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. ఆయనకు రక్ష రాజ్య మంత్రి శ్రీ సంజయ్ సేథ్ న్యూఢిల్లీలోని సౌత్ బ్లాక్‌లో స్వాగతం పలికారు, వీరితో పాటు చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్ కూడా ఉన్నారు; ఆర్మీ స్టాఫ్ చీఫ్ జనరల్ మనోజ్ పాండే; ఎయిర్ స్టాఫ్ చీఫ్ ఎయిర్ చీఫ్ మార్షల్ ఎఫీ చౌదరి; నావల్ స్టాఫ్ చీఫ్ అడ్మిరల్ దినేష్ త్రిపాఠి; రక్షణ కార్యదర్శి శ్రీ గిరిధర్ అరమనే; కార్యదర్శి (మాజీ సైనికుల సంక్షేమం) డాక్టర్ నితేన్ చంద్ర; సెక్రటరీ, డిపార్ట్‌మెంట్ ఆఫ్ డిఫెన్స్ ఖీడఆ మరియు ఛైర్మన్ ఆఖీఆా డాక్టర్ సమీర్ వి కామత్ మరియు రక్షణ మంత్రిత్వ శాఖ ఇతర అధికారులు.

ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ, రక్షా మంత్రి రాబోయే ఐదేళ్లలో తన దార్శనికతను వివరించాడు మరియు మరింత సురక్షితమైన, స్వావలంబన మరియు సంపన్నమైన దేశాన్ని స్థాపించడానికి ప్రాధాన్యతా రంగాలను పునరుద్ధరణతో ముందుకు తీసుకెళ్లడంపై దృష్టి సారిస్తానని పేర్కొన్నారు. "ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో, రక్షణ తయారీలో స్వావలంబన సాధించడంపై దృష్టి సారించి, దేశ భద్రతా యంత్రాంగాన్ని మరింత బలోపేతం చేయడమే మా లక్ష్యం. సాయుధ బలగాల ఆధునీకరణ మరియు సైనికుల సంక్షేమం, సేవలో ఉన్న మరియు పదవీ విరమణ చేయడం మా ప్రధాన దృష్టిగా కొనసాగుతుంది, "అని ఆయన అన్నారు.

రాబోయే కాలంలో రక్షణ ఎగుమతులను పెంచడమే లక్ష్యం అని శ్రీ రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో రక్షణ రంగ ఎగుమతులు రికార్డు స్థాయిలో రూ.21,083 కోట్లకు చేరుకున్నాయి. ఇది చారిత్రాత్మకమైనది. 2028-2029 నాటికి రూ.50,000 కోట్ల విలువైన రక్షణ పరికరాలను ఎగుమతి చేయడమే మా లక్ష్యం.

సాయుధ దళాలకు అత్యాధునిక ఆయుధాలు/ప్లాట్‌ఫారమ్‌లు ఉన్నాయని, ప్రతి సవాళ్లను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని రక్షా మంత్రి స్పష్టం చేశారు. దేశం యొక్క ఐక్యత, సమగ్రత మరియు సార్వభౌమత్వాన్ని శౌర్యం మరియు నిబద్ధతతో రక్షించినందుకు సైనిక సిబ్బందిని ఆయన అభినందించారు.

బాధ్యతలు స్వీకరించిన వెంటనే, ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ నేతృత్వంలోని కొత్త ప్రభుత్వంలో మొదటి 100 రోజుల ఓనీఆ కార్యాచరణ ప్రణాళికపై సమీక్షా సమావేశానికి శ్రీ రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షత వహించారు. మాజీ సైనికుల సంక్షేమ శాఖకు సంబంధించిన ప్రధాన సమస్యలపై సమావేశంలో మాజీ సైనికుల సంక్షేమంపై చర్చించారు. 100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో నిర్దేశించిన ఎజెండాను నెరవేర్చేందుకు పునరంకితం కావాలని ఆయన అధికారులను ఆదేశించారు.

రక్షణ సంసిద్ధతను మరియు రక్షణలో ఆత్మనిర్భర్తపై నిరంతర ఒత్తిడిని పెంపొందించే ఉద్దేశ్యంతో, రక్షా మంత్రి ఫ్లాగ్‌షిప్ స్కీమ్‌ల పురోగతిని మరియు ఓనీఆ యొక్క చొరవలను వేగంగా ట్రాక్ చేయడానికి క్రమం తప్పకుండా సమీక్ష సమావేశాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. రక్షణ కాలిక్యులస్‌లో హిందూ మహాసముద్ర ప్రాంతం యొక్క పెరుగుతున్న ప్రాముఖ్యతను నొక్కి చెబుతూ, రక్షా మంత్రి ఈ పదవీకాలంలో తూర్పు నౌకాదళ కమాండ్, విశాఖపట్నంకు తన మొదటి పర్యటనను నిర్ణయించుకున్నారు, దీనిలో అతను అధికారులు మరియు నావికులతో సంభాషించనున్నారు.

# ద్రాస్ థండర్ మోటార్ సైకిల్ ర్యాలీ ఢిల్లీ నుండి కార్గిల్ వార్ మెమోరియల్ వరకు వైస్ చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ చేత జెండా ఊపి ప్రారంభించారు



న్యూఢిల్లీ, జూన్ 14 :ఆప్ విజయ్‌లో అత్యున్నత త్యాగం చేసిన బ్రేవ్‌హార్ట్‌లకు నివాళులర్పిస్తూ, ద్రాస్ థండర్ మోటార్‌సైకిల్ ర్యాలీని ఈరోజు న్యూ ఢిల్లీలోని కరియప్ప పరేడ్ గ్రౌండ్ నుండి వైస్ చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ లెఫ్టినెంట్ జనరల్ ఉపేంద్ర ద్వివేది లాంఛనంగా జెండా ఊపి ప్రారంభించారు. ఫ్లాగ్ ఆఫ్ వేడుకలో లెఫ్టినెంట్ జనరల్ వైకె జోషి (రిటైర్డ్), సీనియర్ సర్వింగ్ అధికారులు, అనుభవజ్ఞులు మరియు పౌర ప్రముఖులు పాల్గొన్నారు.

ద్రాస్ థండర్ మోటార్‌సైకిల్ ర్యాలీలో 13 జాక్ రైఫిల్స్ (కార్గిల్)కి చెందిన ఒక అధికారి మరియు 19 మంది సైనికులు ఉన్నారు. సుబేదార్ మెహర్ సింగ్, వీర్ చక్ర మరియు నాయబ్ సుబేదార్ కేవల్ కుమార్, సేన మెడల్, జట్టు సభ్యులు,Op VIJAY Gallantry అవార్డు గ్రహీతలు మరియు ఖబి 4875 మరియు ఖబి 5140 స్వాధీనం చేసుకోవడంలో చురుకుగా పాల్గొన్నారు.

ద్రాస్ థండర్ మోటార్ సైకిల్ ర్యాలీ న్యూఢిల్లీలోని కరియప్ప పరేడ్ గ్రౌండ్ నుండి కార్గిల్ వార్ మెమోరియల్, ద్రాస్ వరకు ప్రయాణాన్ని ప్రారంభిస్తుంది మరియు ఇది కార్గిల్ విజయ్ దివస్ యొక్క రజత్ జయంతి వేడుకల్లో భాగంగా ఉంటుంది. 25 ఏళ్ల క్రితం జరిగిన కార్గిల్ యుద్ధంలో విజయం సాధించిన భారత సైన్యానికి నివాళులు అర్పించడం ఈ ర్యాలీ లక్ష్యం. లక్ష్యసాధనతో రైడింగ్, మోటర్‌సైకిల్ ర్యాలీ 1029 కి.మీల దూరాన్ని సవాలుతో కూడిన భూభాగంలో కవర్ చేస్తుంది, యుద్ధభూమిలో భారత సైన్యం ప్రదర్శించిన స్ఫూర్తి మరియు సంకల్పాన్ని ప్రతిధ్వనిస్తుంది. ఈ విశిష్ట చొరవ యుద్ధ వీరులకు నివాళులు అర్పించడం మరియు దారిలో ఉన్న ప్రధాన సంస్థలలో ప్రేరణాత్మక చర్చలు నిర్వహించడం ద్వారా యువ తరాన్ని ప్రేరేపించడానికి ప్రయత్నిస్తుంది. ఈ బృందం 100 మందికి పైగా గ్యాలంట్రీ అవార్డు విజేతలు, అనుభవజ్ఞులు మరియు వీర్ నారీస్‌ను కలుసుకుని విజయ్‌లో వారి సహకారం కోసం కృతజ్ఞతలు తెలియజేస్తుంది.

మోటార్‌సైకిల్ ర్యాలీ 2024 జూన్ 20న ద్రాస్‌లోని చారిత్రాత్మక కార్గిల్ వార్ మెమోరియల్ వద్ద ముగుస్తుంది. 25 సంవత్సరాల క్రితం ఇదే రోజున, పిటి 5140ని స్వాధీనం చేసుకోవడం ద్వారా భారత సైన్యం చరిత్ర చరిత్రలో చెరగని ముద్ర వేసింది. సుబేదార్ మెహర్ సింగ్, వీర్ చక్ర మరియు నాయబ్ సుబేదార్ కేవల్ కుమార్, సేన మెడల్, ప్రత్యర్థికి వ్యతిరేకంగా అపారమైన ధైర్యం మరియు శౌర్యాన్ని ప్రదర్శించాడు మరియు కార్గిల్ యుద్ధంలో వ్యూహాత్మక శిఖరాలను స్వాధీనం చేసుకోవడంలో చురుకుగా పాల్గొన్నాడు, ఇది ప్రత్యర్థికి వ్యతిరేకంగా మారినది. వీర్ నారిస్ మరియు నెక్స్ట్ ఆఫ్ కిన్ చేసిన త్యాగాలకు శాశ్వత నివాళులు అర్పించడానికి, కార్గిల్ యుద్ధంలో ధైర్యంగా పోరాడి, పిటి 5140ని స్వాధీనం చేసుకున్న సమయంలో అత్యున్నత త్యాగం చేసిన దివంగత లాన్స్ నాయక్ రణబీర్ సింగ్ కుమారుడు మిస్టర్ రాహుల్ మన్హాస్ కూడా ఇందులో భాగంగా ఉన్నారు. ఈ మోటార్ సైకిల్ ర్యాలీ.

13 జాక్ రైఫిల్స్ (కార్గిల్) 1971 ఇండో-పాక్ యుద్ధం మరియు ఆప్ విజయ్ం అనే రెండు ప్రధాన యుద్ధాలలో చురుకుగా పాల్గొంది. రాజూ ఎఎంజ సమయంలో యూనిట్ దాని కీర్తి శిఖరాన్ని సాధించింది, కేవలం మూడు రోజుల అలవాటు తర్వాత, యూనిట్ పిటి 5140 మరియు పిటి 4875 లపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసింది, ఇవి వరుసగా ద్రాస్ మరియు ముష్కో లోయలలో అత్యంత ఆధిపత్య లక్షణాలను కలిగి ఉన్నాయి. ,Op VIJAY లో దాని అద్భుతమైన ప్రదర్శన కోసం, 13 జేక్ రైఫిల్స్ (కార్గిల్) "యుద్ధం" – "ద్రాస్" మరియు 'ముష్కో' మరియు "థియేటర్ గౌరవం" – "కార్గిల్"తో పాటు, రెండు పరమవీర చక్రాలు, ఎనిమిది వీర్‌లను ప్రదానం చేసింది. చక్రాలు, 14 సేన పతకాలు మరియు రెండు ప్రస్తావన-పంపిణీలు. యూనిట్ సైటేషన్‌తో పాటు ఆర్మీ స్టాఫ్ చీఫ్ ద్వారా ధైర్యవంతులైన ధైర్యవంతులు అనే గౌరవనీయమైన బిరుదును కూడా అందించారు.

ఆహ్వానం

శ్రీ కిరణ్ సాంస్కృతిక సమాఖ్య

మరియు

ప్రపంచ రికార్డులలో స్థానం పొందిన ఆడిటోరియం

శ్రీ త్యాగరాయ గానసభ సంయుక్త ఆధ్వర్యంలో

శ్రీ కళా సుబ్బారావు కళావేదిక, చిక్కడపల్లి, హైదరాబాద్.

తేది :19-06-2024, బుధవారము, సమయం : సా॥ 6.00 గంటలకు

" శ్రీమతి ఏకాపద్మ స్మారక పురస్కార ప్రధానోత్సవ సభ "

ముఖ్య అతిథి : శ్రీ ఎమ్. జగన్ మోహన్ రెడ్డి I.P.S. (Retd.)

సభాధ్యక్షులు : శ్రీ పొత్తూరి పవన్ కుమార్, ప్రముఖ పారిశ్రామికవేత్త

విశిష్ట అతిథి : శ్రీ కళా జనార్థన మూర్తి, అధ్యక్షులు - శ్రీ త్యాగరాయ గాన సభ.

గౌరవ అతిథి : శ్రీ బైస దేవదాసు, సంపాదకులు, నేటినిజం.

ప్రత్యేక ఆహ్వానితులు : డా॥ పి.ఎస్. దత్తాత్రేయ Oncology Specialist

పురస్కార గ్రహీత : శ్రీమతి డా॥ భుక్య శ్వేత Oncology Specialist

ఆత్మీయ అతిథి : శ్రీమతి పొత్తూరి జయలక్ష్మి, మేనేజర్, సాహితి కిరణం

పురస్కార ప్రదాత : శ్రీ ఏకా నాగరాజ రామ మోహన రావు, ప్రొప్రైటర్, పద్మ ఆప్టికల్స్.

వందన సమర్పణ : శ్రీమతి ఏకా వేంకట ధర్మ సంవర్థని.

లంకా వెంకట సుబ్రహ్మణ్యం, అధ్యక్షులు, శ్రీమతి భాను, కార్యదర్శి

శ్రీ కిరణ్ సాంస్కృతిక సమాఖ్య

ప్లాట్ నెం. 308, శ్రీ మణికంఠ అపార్టుమెంట్స్, కళ్యాణ్ నగర్, ఈస్ట్ ఆనంద్‌బాగ్, మల్కాజ్‌గిరి, హైదరాబాద్ - 500 047. సెల్ : 94404 48650

# దేశం యొక్క అభివృద్ధిలో బిఎస్ఎఫ్ ఒక ప్రముఖ పాత్ర ను పోషిస్తున్నది, మిమ్మల్ని చూసుకొని మేం గర్వపడుతున్నాం: ఉపరాష్ట్రపతి

న్యూఢిల్లీ, జూన్ 14 :భారతదేశం లో ప్రతి ఒక్కరు దేశ హితాన్ని పరమోన్నతమైంది గా తలచాలి, ఎవరైనా నగదు పరమైనటువంటి లాభం కోసమో లేక రాజకీయ పరమైనటువంటి ప్రయోజనం కోసమో భారతదేశం లో సంస్థల ప్రతిష్ట ను మలినపరిచారా అంటే అది చాలా బాధాకరం: ఉపరాష్ట్రపతి

జైసల్‌మేర్ లో ఈ రోజు న జరిగిన బిఎస్ఎఫ్ సైనిక్ సమ్మేళన్ ను ఉద్దేశించి ఉపరాష్ట్రపతి శ్రీ జగ్ దీప్ ధన్ ఖడ్ ప్రసంగిస్తూ, "మీ మధ్య కు వచ్చిన తరువాత ఒక క్రొత్త శక్తి లభించిందని నాకు అనిపిస్తోంది; మరి ఈ ఘట్టం నాకు ఎల్లప్పటికీ జ్ఞాపకం ఉండిపోతుంది'' అని జవానుల తో చెప్పారు.

శ్రీ జగ్ దీప్ ధన్ ఖడ్ తన విద్యార్థి జీవనాన్ని గుర్తు కు తెచ్చుకొంటూ, "నేను చిత్తౌడ్ గఢ్ సైనిక పాఠశాల విద్యార్థుల లో నేనూ ఒకరి గా ఉండే వాడిని. అయిదో తరగతి లో నేను యూనిఫార్మ్ వేసుకొన్నాను; యూనిఫార్మ్ కు ఉన్న శక్తి మరియు ప్రాముఖ్యం నేను ఎరుగుదును. యూనిఫార్మ్ మిమ్మల్ని ఉన్నపళం గా ఎలా మార్చివేసేదీ నేను నా పసితనం లోనే అనుభవం లోకి తెచ్చుకొన్నాను" అన్నారు. సరిహద్దు భద్రత దళం (బిఎస్ఎఫ్) జవానుల సమర్పణ భావాన్ని ఆయన ప్రశంసిస్తూ, ''మిమ్మల్ని చూసి నేను ఉప్పొంగిపోతున్నాను. దేశం లో ఒకటో రక్షణ పంక్తి అయినటువంటి బిఎస్ఎఫ్ తన కర్తవ్యాన్ని ఉత్కృష్టం గా నెరవేర్చుతోంది. మీ కృషి పొగడదగ్గదీ, ప్రశంసాపాత్రమూను." అని ఆయన అన్నారు.

జైసల్ మేర్ లో గల బిఎస్ఎఫ్ బావలియాన్ వాలా బార్డర్ అవుట్ పోస్ట్ ను ఉపరాష్ట్రపతి నిన్నటి రోజు న సాయంత్రం పూట సందర్శించి అక్కడ విధుల ను నిర్వహిస్తున్న సైనికుల తో భేటీ అయిన ఘటన ప్రస్తావించదగింది గా ఉంది. అమరవీరుల కు 'తనోట్ విజయ్ స్తంభ్' వద్ద దేశ ప్రజల పక్షాన కృతజ్ఞత పూర్వకమైన శ్రద్ధాంజలి ని ఉపరాష్ట్రపతి సమర్పించారు.

క్లిష్ట పరిస్థితుల లో కర్తవ్య పాలన లో నిమగ్నం అయిన బిఎస్ఎఫ్ జవాను ల ధైర్య సాహసాల ను శ్రీ జగ్ దీప్ ధన్ ఖడ్ ప్రశంసిస్తూ, నడినెత్తి ని మల మల మాడ్చివేసేటంతటి తీవ్రమైన ఎండ లో కొద్ది సేపు అయినా నిలబడి ఉండడం అంటే అది ఎంతో కష్టం అన్నారు. మీ చుట్టూరా ఉన్న వాతావరణం నవాళ్ళ ను రువ్వేటటువంటిది గా ఉంది, మరి మీకు సరిహద్దు లో మీ కనురెప్పల ను ఆడించే తీరిక అయినా చిక్కదు అని ఆయన అన్నారు.

ఉన్నత హిమాలయాలలోని పర్వతాల లో, థార్ లోని కటిక ఎడారి నేల లో, ఈశాన్య ప్రాంతాల దట్టమైన అడవుల లో, రణ్ క్రీక్ చిత్తడి నేలల లో బిఎస్ఎఫ్ జవాను లు పాటిస్తున్న అప్రమత్త స్థితి సాటి లేనటువంటిది అని కూడా ఆయన అన్నారు.

సరిహద్దు భద్రత దళం యొక్క సైనికులు వారి ఆదర్శ వాక్యం అయినటువంటి "జీవన పర్యంతం కర్తవ్య పాలన" ను ప్రతిక్షణం తు.చ. తప్పక నిర్వర్తిస్తున్నారు అని ఉపరాష్ట్రపతి అన్నారు.

"మీ వంటి సాహస పుత్రుల ను మరియు మీ వంటి ధైర్యవంతురాళ్ళ ను కని దేశ ప్రజల కు సేవ చేయడం కోసం అంకితం చేసిన మాతృమూర్తులు అందరికి ఈ రోజు న నేను ప్రణామాన్ని ఆచరిస్తున్నాను." అని శ్రీ జగ్ దీప్ ధన్ ఖడ్ అన్నారు.

రక్షణ బలగాల లో మహిళల కు ప్రాతినిధ్యం అధికం అవుతున్న సంగతి ని ఉపరాష్ట్రపతి ప్రస్తావించి, "గణతంత్ర దినం నాడు కర్తవ్య పథ్ లో మన యొక్క కుమార్తె లు రాణిస్తూ ఉండడాన్ని మనం చూసినప్పుడు భారతదేశం లో మారుతున్న ముఖచిత్రం ను మనం గమనించాం. ఇక్కడ వారి ప్రాతినిధ్యాన్ని తిలకించి నేను ఎంతగానో సంతోషిస్తున్నాను" అన్నారు.

దేశ రక్షణ లో ప్రాణత్యాగం చేసి, అమరులు అయిన వీరుల కు శ్రీ జగ్ దీప్ ధన్ ఖడ్ శ్రద్ధాంజలి ని ఘటిస్తూ, "ఈ రోజు న మన మధ్య లేకుండా పోయినటువంటి గార్డుల కు ఇవే నా జోహారు లు. భరత మాత రక్షణ లో వారు వారి యొక్క ప్రాణాల ను త్యాగం చేసి, అమరులు అయ్యారు. ఆ శూర జవానుల యొక్క కుటుంబాల కు నేను సైతం వినమ్రం గా ప్రణమిల్లుతున్నాను." అన్నారు.

రక్షణ రంగం లో భారతదేశం యొక్క ఆత్మనిర్భరత వృద్ధి చెందుతూ ఉండడం గురించి ఉపరాష్ట్రపతి మాట్లాడుతూ, "మేకుల ను సైతం దిగుమతి చేసుకొన్న కాలం అంటూ ఒకటి ఉండింది; అయితే, ఇప్పుడు మనం రక్షణ సామగ్రి ని ఎగుమతి చేస్తున్నాం. విమాన వాహక నౌక 'విక్రాంత్' ను దేశం లో నిర్మించడమైంది, యుద్ధ నావల ను దేశం లో తయారు చేయడమైంది, 'తేజస్' ను తయారు చేశాం, క్షిపణుల ను రూపొందించాం; మరి ఇదంతా కూడాను సరిహద్దుల లో శాంతి ని మీరు సంబాళించడం వల్లనే సాధ్యపడింది." అని ఆయన అన్నారు. "మీరు శాంతి కి దూతలు గా ఉన్నారు, మీ కారణం గా భారతదేశం ప్రపంచం లో శాంతి దూత గా నిలబడింది; మరి బిఎస్ఎఫ్ ప్రపంచం లో అతి పొడవైన సరిహద్దు ను సంరక్షిస్తున్నటువంటి బలగం గా ఉన్న సంగతి గర్వపడేటటువంటి విషయం గా ఉంది. నేను ఇక్కడ నుండి సరిక్రొత్త ప్రేరణ ను, శక్తి ని నింపుకొని వెళుతున్నాను" అని ఆయన అన్నారు.

దేశం యొక్క అభివృద్ధి లో బిఎస్ఎఫ్ కు ఉన్న ముఖ్యమైన పాత్ర ను గురించి ఉపరాష్ట్రపతి స్పష్టం చేస్తూ, "మీరు ఇక్కడ సరిహద్దు లో నిలచి ఉన్నారు కాబట్టే భారతీయులు ఒక భద్రమైన వాతావరణం లో కంటి నిండా కునుకు తీయగలుగుతున్నారు. మరి, భారతదేశం లో ప్రతి ఒక్కరు దేశ సర్వతోముఖ అభివృద్ధికై నిర్భయం గాను, ఆత్మవిశ్వాసం తోను శ్రమించ గలుగుతున్నారు అంటే అది మీ యొక్క సహనం మరియు వీరత్వం ల ఫలితమే" అని ఆయన అన్నారు.

చొరబాటు లు, దొంగ రవాణా, వగైరా నేరాల కు పాల్పడడం ద్వారా సరిహద్దు ప్రాంతాల ను అస్థిర పరచాలని దేశం యొక్క విరోధులు చేస్తున్న ప్రయాసల ను ప్రభావవంతం అయిన రీతి లో తిప్పికొడుతున్న సరిహద్దు భద్రత దళం యోధుల ను ఉపరాష్ట్రపతి పొగడారు. ఈ విధమైన సవాళ్ళ ను ఎదుర్కోవడం కోసం ఆధునిక సాంకేతిక విజ్ఞానాన్ని ఉపయోగించాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ సందర్భం లో బిఎస్ఎఫ్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ శ్రీ నితిన్ అగ్రవాల్, బిఎస్ఎఫ్ వెస్టర్న్ కమాండ్ యొక్క ఎస్‌డిజి శ్రీ వై.బి. ఖురానియా, జైసల్ మేర్ లో బిఎస్ఎఫ్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ విక్రమ్ కున్వర్ లతో పాటు ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

# మహిళ దారుణ హత్య. కత్తితో గొంతు కోసిన ఆటోడ్రైవర్..

హైదరాబాద్, జూన్ 14 :చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ మహిళ దారుణ హత్యకు గురైంది. స్థానికంగా సంచలనం సృష్టించిన ఘటన నల్లగండ్ల లక్ష్మి విహార్ ఫేస్ 1 లో చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం. కర్ణాటక సేడం ప్రాంతానికి చెందిన విజయలక్ష్మి(32) అనే మహిళ తన భర్త, పదేళ్ల కుమారుడితో కలసి లక్ష్మీ విహార్ ఫేజ్ 1లో నివాసం ఉంటుంది. స్థానిక అవర్ణ టవర్స్ లో వంటమనిషిగా పనిచేస్తుంది. భర్త కూలీ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. అయితే ఇవాళ మధ్యాహ్నాం విజయలక్ష్మి దారుణ హత్యకు గురైంది. ఓ దుండగుడు కత్తితో ఆమె గొంతు కోసి హతమార్చాడు.

## రక్తపు మడుగులో పడి ఉన్న విజయ లక్ష్మి

అనంతరం నిందితుడు చందానగర్ పోలీస్ స్టేషన్ లో లొంగిపోయినట్టు సమాచారం. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. అక్రమ సంబంధమే మహిళ హత్యకు కారణమని పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది. కాగా ఘటన స్థలికి చేరుకున్న క్లూస్ టీం ఆధారాలు సేకరించే పనిలో ఉంది. ఐతే నిందితుడు లింగంపల్లికి చెందిన ఆటోడ్రైవర్ భరత్ అలియాస్ శ్రీనివాస్ గౌడ్ గా గుర్తించారు. భరత్ గౌడ్ ఫైనాన్స్ కూడా నడిపిస్తుంటాడు.

ఈ క్రమంలోనే మృతురాలు విజయలక్ష్మి తమ్ముడు సునీల్ ఆటో కోనేందుకు గతంలో ఫైనాన్స్ ఇచ్చాడు. ఆ డబ్బుల విషయంలోనే ఇటీవల కొల్లూరు పోలీస్ స్టేషన్ లో భరత్ గౌడ్ కేసు పెట్టాడు. తర్వాత వారి కుటుంబ సభ్యులతో మాట్లాడుకొని వారం క్రితమే కోర్టులో కేసు విత్ డ్రా చేసుకుంటానని హామీ ఇచ్చినట్టు తెలుస్తోంది. ఇదిలా ఉంటే భరత్ గౌడ్ ఈరోజు విజయలక్ష్మిని నరికి చంపాడు. ఆమెను అంత దారుణంగా ఎందుకు హతమార్చాడనే విషయం తెలియాల్సి ఉంది. పోలీసులు ఆ కోణంలో ఆరా తీస్తున్నారు.

# జూన్ 16న లింబ్, కాలిపర్స్ ఫిట్‌మెంట్ క్యాంప్

## -నారాయణ్ సేవా సంస్థాన్ ట్రస్టీ డైరెక్టర్ దేవేంద్ర చౌబిసా




హైదరాబాద్ జూన్ జూన్ 14 : నారాయణ్ సేవా సంస్థాన్ ఉదయపూర్ ఆధ్వర్యంలో తెలంగాణాలోని వికలాంగుల కోసం ఈ నెల 16న కింగ్ కోఠిలోని గార్డెన్ ఫంక్షన్ పాలస్ లో ఉ.8 నుండి సా.5 వరకు ఉచిత నారాయణ్ లింబ్, కాలిపర్స్ ఫిట్‌మెంట్ యొక్క భారీ శిబిరాన్ని నిర్వహించనున్నట్లు సంస్థాన్ ట్రస్టీ డైరెక్టర్ దేవేంద్ర చౌబిసా పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం హైదర్ గూడ ఎన్ఎస్ఎస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సామాజిక కార్యకర్త రీదేశ్ జాగీర్దార్, ఉత్తమ్‌దాడ్మానీ, సంస్థానాశ్రమ ఇన్‌చార్జి మహేంద్ర సింగ్ రావత్ లతో కలసి ఈ శిబిరానికి సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత 39 సం.లుగా వివిధ రాష్ట్రాలలోని వికలాంగులకు ప్రయోజనం చేకూర్చేందుకు సంస్థ కృషి చేస్తోందన్నారు. ఈ క్రమంలో, నారాయణ్ సేవ ఫిబ్రవరి 4న కింగ్ కోటిలోని ఈడెన్ గార్డెన్‌లో ఉచిత నారాయణ్ లింబ్ మెజర్మెంట్ క్యాంపును నిర్వహించిందన్నారు. దీనిలో 1500 కంటే ఎక్కువ మంది రోగులు వారి కొలతలు ఇవ్వగా, వీరిలో 800 మంది రోడ్డు ప్రమాదం లేదా ఇతర ప్రమాదాల కారణంగా చేతులు, కాళ్లు కోల్పోయి వైకల్యానికి గురైన వారిని ఎంపిక చేస్తున్నట్లు తెలిపారు. ఈ శిబిరం ప్రారంభోత్సవానికి గవర్నర్, రవాణా శాఖ మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యే సహా వందలాది మందిని ఆహ్వానించినట్లు తెలిపారు. శిబిరానికి వచ్చే వికలాంగులకు సంస్థాన్ నుండి ఉచిత భోజన ఏర్పాటు చేశామని అన్నారు. ఈ సమావేశంలో నారాయణ్ సేవా సంస్థాన్ హైదరాబాద్ బ్రాంచ్ పోషకులు జస్మత్‌భాయ్ పటేల్, అల్కాచౌదరి, భగవాన్ ప్రసాద్ పాల్గొన్నారు.

# కేబినెట్‌లో యువతకు ప్రాధాన్యత ఇవ్వడాన్ని స్వాగతించాలి : మాజీ మంత్రి యనమల

అమరావతి, జూన్ 14 :ఏపీ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన చంద్రబాబును టీడీపీ సీనియర్లు సచివాలయంలో కలిసి అభినందనలు తెలిపారు. మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు, ధూళిపాళ్ల నరేంద్ర, నక్కా ఆనందబాబు కలిసి చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం యనమల రామకృష్ణుడు మీడియాతో మాట్లాడారు.

కేబినెట్‌లో యువతకు ప్రాధాన్యత ఇవ్వడాన్ని అందరూ స్వాగతించాలని సూచించారు. మార్పుకోసం ప్రజలు తీర్పునిచ్చారని, దానికి అనుగుణంగా మంత్రి వర్గ కూర్పు ఉండాలన్నదీ చంద్రబాబు ఉద్దేశమని అన్నారు. అంకితభావం , చిత్తశుద్ధితో మంత్రులు పనిచేయాలని సూచించారు. యువత రాజకీయంలోకి వచ్చినప్పుడు వారికి అవకాశాలు కల్పిస్తే పార్టీగాని , ప్రభుత్వం గాని నాలుగు కాలాల పాటు ఉంటుందని అన్నారు.

గతంలో తాను 2007, 2009లో మహానాడులో యువతకు ప్రాధాన్యత ఇవ్వాలని సభాముఖంగా చెప్పానని గుర్తు చేశారు. కేబినెట్‌లో యనమల ఉన్నారా లేదా అన్నది పెద్ద విషయం కాదని అన్నారు. సీనియర్లు పార్టీకి ఉపయోగపడాలి.. జూనియర్లకు అవకాశాలు కల్పించాలని కోరారు. కేబినెట్‌తోపాటు మిగతా నేతలంతా చిత్తశుద్ధితో పని చేస్తామని, మంత్రి వర్గ కూర్పు వంద శాతం బాగుందని కొనియాడారు.

# జీహెచ్ఎంసీలో కార్పొరేషన్లను విలీనం చేసే ప్రతిపాదనను వెనక్కి తీసుకోవాలి

## -బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహ్మారెడ్డి డిమాండ్



హైదరాబాద్ జూన్ 14 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ); : జీహెచ్ఎంసీలో 21 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లను విలీనం చేయాలన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపాదనను వెనక్కి తీసుకోవాలని బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహ్మారెడ్డి డిమాండ్ చేసారు.. ఈ మేరకు శుక్రవారం హైదర్ గూడ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీజేపీ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు మల్లారెడ్డితో కలసి మాట్లాడారు. జీహెచ్ఎంసీ పరిధిని పెంచితే రంగారెడ్డి జిల్లా ఉనికి దెబ్బతినే ప్రమాదం పొంచి ఉందని వారు ఆందోళన వ్యక్తం చేసారు.ఈ ప్రతిపాదనను బీజేపీ పార్టీ వ్యతిరేకిస్తుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లింల ప్రాబల్యం కొనసాగడానికి జీహెచ్ఎంసీలో మున్సిపాలిటీలను, కార్పొరేషన్లు విలీనం చేయడానికి అధికారులు పూనుకుంటున్నారని ఆరోపించారు. జీహెచ్ఎంసీ పరిధిని విస్తరిస్తే హైదరాబాద్ చుట్టూ ఉన్న మల్కాజిగిరి మేడ్చెల్ జిల్లాలో అభివృద్ధి కుంటుపడుతుందని వారు పేర్కొన్నారు. చెరువులు, కుంటలు కబ్జాలకు గురైయ్యే ప్రమాదం ఉందన్నారు. గతంలో జీహెచ్ఎంసీ ఏర్పాటు చేసేముందు తాము వ్యతిరేకించామని అన్నారు. ప్రభుత్వం వన్నులు వనరూలు చేసేందుకు, మజ్లిస్ పార్టీని సంతృప్తి పరిచేందుకు ఈ నిర్ణయం తీసుకుందని ఆరోపించారు. ఈ నిర్ణయం రాజకీయకోణం మాత్రమే అన్నారు. ఈ అశాస్త్రీయమైన నిర్ణయాన్ని ప్రజలు కూడా వ్యతిరేకిస్తున్నారని పేర్కొన్నారు. గతంలో జీహెచ్ఎంసీని ఏర్పాటు చేసి హైటెక్ సిటీ లాంటి ప్రాంతాలను మాత్రమే అభివృద్ధి చేసి హైదరాబాద్ అభివృద్ధి చేశామని చెప్పారని విమర్శించారు. జీహెచ్ఎంసీల విలీనం వల్ల ప్రజలకు ఎలాంటి ప్రయోజనం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. జీహెచ్ఎంసీని విస్తరించే యోచనను మానుకోవాలని లేని పక్షంలో అన్ని రాజకీయ పార్టీలని కలుపుకుని అడ్డుకుంకోవడంతో పాటు లీగల్ గా ఎదుర్కొంటామని హెచ్చరించారు. ఈ సమావేశం లో విగ్నేశ్వర్, వగడాల శ్రీశైలం పాల్గొన్నారు.

# వైసీపీ పార్లమెంటరీ నాయకుడిగా వైవీ సుబ్బారెడ్డి

అమరావతి, జూన్ 14 : వైసీపీ పార్లమెంటరీ నాయకుడిగా వైవీ సుబ్బారెడ్డి ఎన్నుకున్నట్లు వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ ప్రకటించారు. శుక్రవారం పార్టీ ఎంపీలతో నిర్వహించిన సమావేశంలో తన నిర్ణయాన్ని ప్రకటించారు. రాజ్యసభలో పార్టీ నాయకుడిగా విజయసాయిరెడ్డి, లోక్‌సభలో పార్టీ నాయకుడిగా మిథున్ రెడ్డి వ్యవహరిస్తారని వెల్లడించారు.

పార్లమెంట్‌లో వైసీపీకి 11 మంది రాజ్యసభ సభ్యులు, నలుగురు లోక్‌సభ సభ్యులున్నారని, టీడీపీ కి 16 మంది ఉన్నారని వివరించారు. వైసీపీ కూడా పార్లమెంట్‌లో బలమైన పార్టీయేనని స్పష్టం చేశారు. ఎంపీలు ధైర్యంగా ఉండి ప్రజల తరుపున పోరాటం చేయాలని సూచించారు. పార్లమెంట్ సమావేశ సమయంలో వైసీపీ ఎంపీలు ప్రజాహితం కోసమే పోరాటం చేయాలని, రాష్ట్ర, దేశ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని అంశాలవారీగానే మద్దతు ఉంటుందని పేర్కొన్నారు.రాజకీయంగా ప్రస్తుతం మనం ఎదుర్కొంటున్న పరిస్థితులు తాత్కాలికమని జగన్ అన్నారు.

# కిర్గిస్తాన్‌లో భారతీయ విద్యార్థులు సేఫ్




హైదరాబాద్, జూన్ 14 :కిర్గిస్తాన్‌లో ఎంబీబీఎస్ చదువుతున్న వైద్య విద్యార్థులు సురక్షితంగా ఉన్నారని ఐఎస్ఎం ఫోకల్ పాయింట్ సంస్థ ఎండీ రామారావు తెలిపారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఏడాది తమ సంస్థ నుంచి వందలాది మంది విద్యార్థులు వైద్య విద్యనభ్యసించేందుకు కిర్గిస్తాన్‌కు వెళ్తారన్నారు.

ఇటీవల ఈజిప్టు, పాకిస్తాన్‌కు చెందిన విద్యార్థుల మధ్య చోటు చేసుకున్న ఘర్షణలతో భారతీయ వైద్య విద్యార్థులపై ప్రభావం పడిందన్నారు. కొన్ని చానెళ్లు భారతీయ వైద్య విద్యార్థులపై దాడి అంటూ కథనాలు వేయడం వల్ల తల్లిదండ్రులు భయాందోళనలకు గురయ్యారన్నారు. భారత రాయబారి విశ్వవిద్యాలయాన్ని సందర్శించి విద్యార్థుల బాగోగులు తెలుసుకున్నారన్నారు. ఈ సమావేశంలో ఇంటర్నేషనల్ హయ్యర్ స్కూల్ ఆఫ్ మెడిసిన్ ప్రతినిధులు అజీజా అజిబేకోవా, సికోరా జకీరోవా తదితరులు పాల్గొన్నారు.

# పాఠ్య పుస్తకాలలో గత ప్రభుత్వ ఆనవాళ్లు - ఇద్దరు ఉద్యోగులపై వేటు

హైదరాబాద్, జూన్ 14 :తెలుగు పాఠ్యపుస్తకం ముందుమాటలో తప్పులపై ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ప్రభుత్వ పాఠ్యపుస్తకాల విభాగం డైరెక్టర్ శ్రీనివాసచారి, ఎస్‌సీఈఆర్‌టీ డైరెక్టర్ రాధారెడ్డిపై చర్యలకు ఆదేశించింది. పాఠ్యపుస్తకాల బాధ్యతల నుంచి శ్రీనివాసచారి, రాధారెడ్డిని తొలగిస్తూ ఆదేశాలు జారీ అయ్యాయి. ఎస్‌సీఈఆర్‌టీ డైరెక్టర్‌గా పాఠశాల విద్య అదనపు డైరెక్టర్ రమేశ్‌కు బాధ్యతలు అప్పగించారు. టీఆర్ఈఐఎస్ కార్యదర్శి రమణ కుమార్‌కి ముద్రణ సేవల విభాగం డైరెక్టర్‌గా బాధ్యతలు కేటాయించారు.

తెలంగాణలో ఒకటి నుంచి పదో తరగతి వరకు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందజేసిన తెలుగు వాచకం పాఠ్య పుస్తకాలను వెనక్కి తీసుకోనున్నారు. పంపిణీ చేయని వాటిని పిల్లలకు ఇవ్వకుండా నిలిపివేశారు. 24 లక్షల పుస్తకాల్లోని ముందుమాటలో మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు, అధికారుల పేర్లను ముద్రించారు. ఏళ్ల క్రితం నాటి ముందుమాటలో మార్పులు చేయకుండా రాష్ట్ర విద్యా పరిశోధన, శిక్షణ మండలి(ఎన్‌సీఈఆర్‌టీ) అధికారులు తీవ్ర నిర్లక్ష్యం వహించారు. బుధవారం పుస్తకాలను విద్యార్థులకు అందజేస్తున్న సమయంలో ముందుమాటలోని తప్పులను చాలాచోట్ల ఉపాధ్యాయులు గుర్తించి విద్యాశాఖ దృష్టికి తీసుకొచ్చారు.

తొలుత ఆ పేజీని చించేయాలని ఆదేశించిన అధికారులు తమ నిర్ణయాన్ని మార్చుకున్నారు. ఆ పేజీని తొలిగిస్తే దాని వెనుకున్న వందేమాతరం, జాతీయ గీతం, ప్రతిజ్ఞ లేకుండా పోతాయి. అప్పుడు మరిన్ని విమర్శలు వస్తాయని భావించారు. దాంతో పిల్లలకిచ్చిన, ఇవ్వని పుస్తకాలన్నీ వెనక్కి తీసుకోవాలని పాఠశాల విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన డీఈఓలను ఆదేశించారు. వాటిని మండల వనరుల కేంద్రాలకు తరలించాలని సూచించారు. ఆ పేజీ మొత్తం కనిపించకుండా స్టిక్కర్ వేసి అందజేయనున్నారు.

# దాడి కేసుపై 15 మంది న్యాయమూర్తుల విచారణ.. 30 ఏళ్ల తర్వాత నిందితులకు రూ.2,000 జరిమానా

లక్నో, జూన్ 14 : ఒక వ్యక్తిపై దాడి కేసులో 30 ఏళ్లుగా కోర్టులో విచారణ కొనసాగింది. సుమారు 15 మంది న్యాయమూర్తులు బదిలీ అయ్యారు.

చివరకు జీవించి ఉన్న నిందితులకు రూ.2,000 చొప్పున జరిమానాను కోర్టు విధించింది. ఈ తీర్పు గురించి తెలుసుకున్న బాధితుడు, గ్రామస్తులు షాక్ అయ్యారు. ఉత్తరప్రదేశ్‌లోని బందా జిల్లాలో ఈ సంఘటన జరిగింది. 1994లో మద్యం సేవించిన ముగ్గురు వ్యక్తులు రామ్‌రూప్ శర్మను బంధించి కొట్టారు. అతడ్ని డబ్బులు డిమాండ్ చేశారు.

తీవ్రంగా గాయపడిన రామ్‌రూప్ శర్మ తనపై దాడి చేసిన ముగ్గురు గ్రామస్తులపై కామసిన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. దీంతో పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.

కాగా, స్థానిక కోర్టులో 30 ఏళ్లుగా దాడి కేసుపై విచారణ కొనసాగింది. సాక్షులు కోర్టుకు హాజరు కాకపోవడంతో ఈ కేసు పెండింగ్‌లో ఉండిపోయింది. విచారణ కాలంలో 15 మంది న్యాయమూర్తులు బదిలీ అయ్యారు. చివరకు ఇరు వర్గాల వాదనలు పూర్తి కావడంతో జూన్ 13న ఈ కేసుపై తీర్పును కోర్టు వెల్లడించింది. రామ్‌రూప్ శర్మపై దాడి చేసిన ముగ్గురు నిందితుల్లో ఒక వ్యక్తి మరణించాడు. దీంతో మిగతా ఇద్దరు నిందితులకు రూ.2,000 చొప్పున జరిమానా విధించింది.

# పారిశుధ్య నిర్వహణ.. మరింత మెరుగ్గా

## -నగర రోడ్లపై కొత్తగా 1500 రిక్షాలు, చిన్న ట్రాలీలు
## -కొనుగోలుకు టెండర్లు ఆహ్వానించిన బల్దియా



హైదరాబాద్, జూన్ 14 : గ్రేటర్ హైదరాబాద్‌లో పారిశుధ్య నిర్వహణను మరింత మెరుగు పరిచేందుకు జీహెచ్ఎంసీ చర్యలు చేపట్టింది. ఇప్పటికే ఆస్కి (అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా) సాయంతో జీహెచ్ఎంసీ సర్వే చేయించి.. 2640 చెత్త కుప్పలున్నట్లు తేల్చింది. వాటిని నివారించేందుకు వంద రోజుల ప్రణాళికలను అమలు చేస్తున్నది. ఇందులో భాగంగానే తాజాగా కొత్తగా ట్రై సైకిళ్లు (రిక్షాలు), వీల్ బార్స్ (చిన్న ట్రాలీ)లు కొనుగోలు చేయాలని నిర్ణయించింది.

ఎన్నికల కోడ్ ముగియడంతో మళ్లీ టెండర్లు పిలిచారు. ఒక్కో రిక్షాను గరిష్ఠంగా రూ. 24,600కు కొనుగోలు చేయాలని నిర్ణయించి.. ఈ మేరకు 1500 రిక్షాలు, మరో 1500 చిన్న ట్రాలీల కొనుగోలు టెండర్లు ఆహ్వానించారు. ఏ సంస్థ ఎంత ధరకు సరఫరా చేయగలదో చెప్పాలని, ఇందుకు టెండర్ గడువు వచ్చే నెల 14వ తేదీ వరకు విధించారు. నగరంలో చెత్త కుప్పలు లేని నగరంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు.

ఆహ్వానం
కిన్నెర ఆర్ట్ థియేటర్స్
ద్వానా సాహితీ కుటీరం
సంయుక్త ఆధ్వర్యంలో

సాహిత్య సవ్యసాచి, విమర్శన కళాప్రవీణ
డా॥ ద్వానా శాస్త్రి గారి
77వ జయంతి సందర్భంగా

ప్రముఖ రచయిత, సంపాదకులు
శ్రీ జి. వల్లీశ్వర్ గారికి
కిన్నెర-ద్వానాశాస్త్రి స్మారక పురస్కారం-బహూకరణ
శనివారం 15-06-2024, సా॥ 6 గంటలకు
రవీంద్రభారతి సమావేశ మందిరం,
మొదటి అంతస్తు, హైదరాబాదు
ముఖ్యఅతిథి : డా॥ కె.వి.రమణ, ఐఎఎస్ (రి) పూర్వ సలహాదారు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ
అధ్యక్షులు : డా॥ ఏనుగు నరసింహా రెడ్డి, ప్రముఖ కవి, విమర్శకులు
విశిష్ట అతిథి : డా॥ వోలేటి పార్వతీశం, ప్రముఖ సాహితీవేత్త
గౌరవ అతిథి : శ్రీ బైస దేవదాసు, నేటినిజం సంపాదకులు
ఆత్మీయ అతిథులు : హాస్యబ్రహ్మ శ్రీ శంకర నారాయణ, ప్రముఖ రచయిత
శ్రీ ద్వాదశి శశికాంత్, ద్వానా శాస్త్రి కుమారుడు
డా॥ ఆర్. ప్రభాకరరావు, ఐ.పి.ఎస్. (రి) అధ్యక్షులు
మద్దాళి రఘురామ్ కార్యదర్శి

